31వ వసంతంలోకి
# చురకలు
కరీంనగర్, జగిత్యాల, పెద్దపల్లి, రాజన్న సిరిసిల్లా
గురువారం 09 జులై 2026


## విజిబుల్ పోలీసింగ్ పై ప్రత్యేక దృష్టి పెట్టాలి

- జగిత్యాల ఎస్పీ అశోక్‌కుమార్
- బీర్పూర్ పోలీస్ స్టేషన్ ఆకస్మికంగా తనిఖీ చేసిన ఎస్పీ





**చురకలు విలేకరి, బీర్పూర్, జూలై 8 :** విజిబుల్ పోలీసింగ్ పై ప్రత్యేక దృష్టి పెట్టాలని పోలీస్ అధికారులు, సిబ్బందికి జగిత్యాల జిల్లా ఎస్పీ అశోక్ కుమార్ సూచించారు. జిల్లాలోని పోలీస్ స్టేషన్ల పనితీరు, నేరాల దర్యాప్తు పురోగతి, ప్రజలకు అందిస్తున్న సేవలను పరిశీలించే క్రమంలో జిల్లా ఎస్పీ అశోక్ కుమార్ బుధవారం బీర్పూర్ పోలీస్ స్టేషన్ ను ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా స్టేషన్ పరిధిలో నమోదైన కేసుల వివరాలు, పెండింగ్ కేసుల దర్యాప్తు పురోగతి, స్టేషన్ రికార్డుల నిర్వహణ, సిబ్బంది హాజరు వివరాలు, బీట్ వ్యవస్థ అమలు, రౌడీషీటర్లు, నేరస్తులపై నిఘా అంశాలను సమీక్షించారు. స్టేషన్ పరిసరాల -2లో

# ఎక్కడా లేని నిబంధనలతో ఇబ్బందులు

- ఆదాయం కోల్పోతున్న రిజిస్ట్రేషన్ శాఖ
- దళారులను ఆశ్రయిస్తున్న ప్రజలు
- ఆన్‌లైన్ ఉన్న ఆఫ్‌లైన్ వైపు మోజు
- రిజిస్ట్రేషన్ శాఖ ఉన్నతాధికారుల చోరవ ఏది?





**చురకలు ప్రతినిధి, జగిత్యాల, జూలై 8:** రాష్ట్రంలో ఏ జిల్లాలో, ఏ రిజిస్ట్రేషన్ కార్యాలయాల్లో లేని విధంగా జగిత్యాల జిల్లా కేంద్రంలోని సబ్ రిజిస్ట్రార్ కార్యా లయంలో రిజిస్ట్రేషన్ నిబంధనలకు విరుద్ధంగా వ్యవహరించడంతో ప్రభుత్వా నికి ఆదాయం గండి పడడంతో పాటు జిల్లా కేంద్రంలోని ఆబాదీ ప్రాంతాల్లోని ప్రజలు అనేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. ఉమ్మడి జిల్లాతో పాటు జిల్లాలోని కోరుట్ల, మెట్పల్లి, మల్యాల సబ్ రిజిస్ట్రార్ కార్యాలయాల్లోని లేని విధంగా జగిత్యాల మున్సిపల్ పరిధిలోని ఆబాదీలో గల వ్యవసాయేతర భూములు, ఇండ్లకు డాక్యుమెంట్ లేకుండా ఏళ్ల తరబడి మున్సిపాలిటీకి ఆస్తిపన్ను చెల్లిస్తున్న యాజమానులు రిజిస్ట్రేషన్లు, క్రయ, విక్రయాలు, గిఫ్ట్ డీడ్లు చేయాలంటే రిజిస్ట్రేషన్ శాఖకు, సంబంధిత మున్సిపాలిటీ పరిధిలోని వెబ్సైట్ ద్వారా ఆన్లైన్లో ఆస్తి వివరాలు, యాజమాని వివరాలు ఉంటే, ఆస్తి పన్ను రసీదు ఆధారంగా రిజిస్ట్రేషన్ చేయాల్సి ఉంది. అయితే రియల్ ఏస్టేట్ వ్యాపారం, మున్సిపాలిటీ పరిధిలోని క్రయ, విక్రయాలు, గిఫ్ట్ డీడ్లు అధికంగా ఉండడంతో ఇటీవలే మున్సిపాలిటీకి చెందిన ప్రజాప్రతినిధులు తమ ప్రాబల్యం, జోక్యం ఇందులో లేకపోవడంతో జిల్లా అదనపు కలెక్టర్ లోకల్ బాడీస్ వద్ద జగిత్యాల సబ్ రిజిస్ట్రార్ ను మరి పిలిపించి ఆబాదీ ప్రాంతాల్లోని డాక్యుమెంట్లు, లింక్ డాక్యుమెంట్లు లేని వాటికి మున్సిపాలిటీ నుండి ధృవీకరించిన తర్వాతే రిజిస్ట్రేషన్లు చేయాలని హుకుం జారీ చేయించినట్లు తెల్సింది. రాష్ట్రం ఎక్కడా లేని విధంగా జగిత్యాల మున్సిపల్ కమిషనర్ లేఖ నం: ఎ /1558/ఎంసిజె/2026, తేది: 16-06-2026 ద్వారా జగిత్యాల సబ్ రిజిస్ట్రార్ కు ఇచ్చి లేఖ ప్రకారం ఆబాదీ ప్రాంతాల్లోని ఏలాంటి ఆస్తులకైన, డిజిటల్ సంతకం ఉన్న సెల్ఫ్ అసెస్మెంట్ సర్టిఫికేట్ ఆర్డర్ కాపీలు, ఇంటినంబర్లు, పిటిఐ నంబర్లు మున్సిపల్ రికార్డుల ప్రకారం పునఃపరిశీలన చేయాలని, మున్సిపల్ నుండి ధృవీకరించిన తర్వాతే రిజిస్ట్రేషన్ చేయాలని లేఖ రాయడం జరిగింది. మున్సిపాలిటీ పరిధిలోని ఆస్తులకు సంబంధించిన ఆస్తుల వివరాలు సిడిఎంఏ ప్రభుత్వ అధికారిక వెబ్సైట్లో ఆస్తి, యాజమాని వంటి పూర్తి వివరాలు ఉన్నప్పటికీ మ్యానువల్ లేఖ ద్వారా ధృవీకరణ నిబంధన అమలు చేయడంతో జిల్లా కేంద్రంలోని ఆస్తులు ఉన్న వారు రిజిస్ట్రేషన్, మున్సిపాలిటీ కార్యాలయాల చుట్టు తిరగడం, ప్రజాప్రతినిధులు, బ్రోకర్లను ఆశ్రయించి మాముళ్లు ఇచ్చుకునే పరిస్థితి నెలకొందని పలువురు ప్రజలు వాపోతున్నారు. రాష్ట్రంలోని అన్ని మున్సిపాలిటీలను సిడిఎంఏ మున్సిపాలిటీ అధికారిక వెబ్సైట్తో అనుసంధానం చేసి ఆస్తుల, యాజమానుల, అసెస్మెంట్, ప్రాపర్టీ ట్యాక్స్ ఐడెంటింటి, శిస్తులు, భవన స్వభావం, కట్టడం వయస్సు వంటి వివరాలు ఆన్లైన్ చేసి పారదర్శకత ప్రకటించుకొని అన్ని సబ్ రిజిస్ట్రార్ కార్యాలయాలకు అనుసంధానం జరిగిన జగిత్యాలలో మాత్రం సంబంధిత మున్సిపల్ వారే వారి ఆన్లైన్ రికార్డులు ధృవీకరించని పరిస్థితి నెలకొంది. 2లో

## ఇందిరమ్మ ఇండ్లను
# 100 శాతం గ్రౌండింగ్ చేయాలి

-జగిత్యాల కలెక్టర్ బి. సత్యప్రసాద్




**చురకలు ప్రతినిధి, జగిత్యాల, జూలై 8 :** జిల్లాలో మంజూరు చేసిన ఇందిరమ్మ ఇండ్ల 100శాతం గ్రౌండింగ్ చేయాలని జగిత్యాల జిల్లా కలెక్టర్ బి. సత్యప్రసాద్ సంబంధిత అధికారులను ఆదేశించారు. బుధవారం సమీకృత జిల్లా కలెక్టరేట్ లో ఇందిరమ్మ ఇండ్ల పురోగతి పై సంబంధిత అధికారులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ బి. సత్యప్రసాద్ మాట్లాడుతూ ప్రతి క్లస్టర్ అధికారి తన పరిధిలో ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణ పనులను నిరంతరం పర్యవేక్షిస్తూ గ్రౌండింగ్ ప్రక్రియను వేగవంతం చేయాలని ఆదేశించారు. ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణ పనులు ప్రారంభించి త్వరగా బేస్మెంట్ వరకు పనులు జరిగేలా పర్యవేక్షించాలని జిల్లా కలెక్టర్ సూచించారు. నిర్మాణం పూర్తయిన ఇళ్లలో గృహ ప్రవేశాలు త్వరగా నిర్వహించి, తుది దశ (ఫైనల్ స్టేజ్) జియో ట్యాగింగ్, క్యాప్చరింగ్ ప్రక్రియను నిర్దేశించిన లక్ష్యాల మేరకు పూర్తి చేయాలని సూచించారు. ప్రధాన కార్యాలయం నుంచి అందిన గుడిసె నివాసితుల జాబితా ఆధారంగా ఇంటింటి సర్వేను త్వరితగతిన పూర్తి చేసి, అర్హులైన లబ్ధిదారుల వివరాలను కలెక్టర్ లాగిన్కు పంపించాలని అధికారులను ఆదేశించారు. నిర్మాణ పనులు ప్రారంభించని లేదా ఇల్లు నిర్మించేందుకు -2లో

## జిల్లా వ్యాప్తంగా "అల్ఫోర్స్" నరేందర్ రెడ్డి జన్మదినం




**చురకలు ప్రతినిధి కరీంనగర్,జూలై 08 :** గత 36 సంవత్సరాలుగా నరేందర్ రెడ్డి విద్యారంగానికి ఎనలేని కృషి చేస్తున్నారని, వారి ద్వారానే తెలంగాణ రాష్ట్ర విధానంగాని ప్రత్యేక గుర్తింపు లభించిందని వారి అభిమానులు వారి జన్మదినోత్సవాన్ని పురస్కరించుకొని కరీంనగర్లోని వివిధ ప్రదేశాల్లో నిర్వహించినటువంటి వేడుకల్లో వారు పాల్గొని మాట్లాడారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సాధారణ విద్యార్థులతో అసాధారణ ఫలితాలు సాధింపచేస్తూ, భారతదేశంలోని ప్రతిసాత్మక విద్యాసంస్థల్లో స్థిరపరుస్తూ ఉత్తమమైన స్థానాలు సీత కేటాయింపుతో అత్యుత్తమ స్థానాన్ని కైవసం చేసుకోవడం వారికే సొంతమని హర్షం వ్యక్తం చేశారు. సాధారణ వ్యవసాయ కుటుంబంలో జన్మించినటువంటి నరేందర్ రెడ్డి గారు నేడు తెలంగాణ రాష్ట్ర విద్యారంగానికి ఐకాన్ గా మారడం వారి కష్టానికి ప్రతిఫలమని మరియు చేసే కృషికి అద్భుతమైన ఫలితమని వారు చెప్పారు. రాజకీయాల్లో సైతం తన ముద్ర వేసుకుంటూ కార్యకర్తల హృదయాల్లో జరిగిన ముద్ర వేసుకుంటున్నారని చెప్పారు సౌమ్యునైన నరేందర్ రెడ్డి గారిని ప్రతి ఒక్కరు ఆదర్శంగా తీసుకోవాలి మరియు వారు భవిష్యత్తులో అత్యుత్తమ స్థానాలను ఉండాలని ఆకాంక్షిస్తున్నామని కార్యకర్తలు కోరారు. కరీంనగర్ జిల్లా యువజన కాంగ్రెస్ ఉపాధ్యక్షులు కిమ్ ఫహాద్ వారి ఆధ్వర్యంలో తెలంగాణ చౌక వద్ద కేక్ కటింగ్, -2లో

## సింగరేణి క్వాటర్ల సమస్యలు పరిష్కరించండి



**చురకలు ప్రతినిధి కమాన్‌పూర్ జూలై 8 :** రామగిరి మండలంలోని సింగరేణి సీ.2 క్వార్టర్ల సమస్యలు పరిష్కరించాలని రత్నాపూర్ సర్పంచ్ పల్లె ప్రతిమా పివి రావు ఆర్ జి త్రీ జి ఎం సుంకర మధుసూదన్ గోభినతి పత్రం అందజేశారు. సెంటినరీ కాలనీలోని సీ-2 క్వార్టర్ లలో పలు సమస్యలు పరిష్కరించాలని కోరుతూ రత్నాపూర్ సర్పంచ్ పల్లె ప్రతిమా పివి రావు, వార్డు సభ్యురాలు బత్తుల రాజమణి రమేష్ లు బుధవారం సాయంత్రం ఆర్జీ-3 జనరల్ మేనేజర్ సుంకర మధుసూదన్ కు వినతి పత్రం అందించారు. చాలావరకు డ్రైనేజీ సమస్యలు ఉన్నాయని పేర్కొన్నారు. వాటికి పరిష్కారం చూయించాలని వినతిపత్రంలో పేర్కొన్నారు.

## విజిబుల్ పోలీసింగ్ పై ప్రత్యేక దృష్టి పెట్టాలి

**మొదటి పేజీ తరువాయి...**పరిశుభ్రత, ప్రజలకు అందిస్తున్న సేవలపై ఎస్పీ ప్రత్యేకంగా ఆరా తీశారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ ప్రజా ఫిర్యాదులలో ఎటువంటి జాప్యం చేయకుండా తక్షణమే స్పందించాలని, పోలీస్ స్టేషన్ పరిధిలో ఏలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా చూసుకోవాలన్నారు. అధికారులు, సిబ్బంది అందరూ విధులు సక్రమంగా నిర్వహించడం ద్వారానే శాంతిభద్రతలు అదుపులో ఉంటాయని సూచించారు. ప్రజలకు భద్రతాభావం కల్పించడంలో విజిబుల్ పోలీసింగ్ కీలక పాత్ర పోషిస్తుందని కావున సిబ్బంది తమకు కేటాయించిన గ్రామాల తరచుగా సందర్శిస్తూ పూర్తి సమాచారం సిబ్బంది అందరి దగ్గర ఉండాలని, గ్రామాల్లో ఎలాంటి సంఘటనలు జరిగినాపై అధికారులకు తక్షణమే తెలియజేయాలని సూచించారు. రాత్రి వేళల్లో పెట్రోలింగ్ను మరింత ముమ్మరం చేసి చోరీలు, గంజాయి అక్రమ రవాణా, అసాంఘిక కార్యకలాపాలపై కఠిన నిఘా కొనసాగించాలని సూచించారు. ముఖ్యంగా యువత మాదకద్రవ్యాల బారిన పడకుండా అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని తెలిపారు. ఎస్పీ వెంట ఎస్ రాజు, సిబ్బంది ఉన్నారు.

## ఇందిరమ్మ ఇండ్లను ..

**మొదటి పేజీ తరువాయి...**ఆసక్తి లేని లబ్దిదారుల ప్రతిపాదనలను వెంటనే రద్దు (క్యాన్సిలేషన్) కోసం పంపించాలని తెలిపారు. ఇందిరమ్మ గృహాల రెండో విడత (ఫేజ్-2) మంజూరు ప్రక్రియకు సంబంధించిన ప్రతిపాదనలను పూర్తి చేసి, అర్హులైన లబ్ధిదారులకు ఎలాంటి జాప్యం లేకుండా ప్రయోజనం చేకూరేలా చర్యలు తీసుకోవాలని అధికారులకు సూచించారు. ఎంపీడీవోలు, సంబంధిత అధికారులతో సమన్వయంతో పని చేసి ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణాలు త్వరగా పూర్తి చేయాలని సూచించారు. ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణ పురోగతి ఎప్పటికప్పుడు పర్యవేక్షిస్తూ వివరాలను ఆన్ లైన్ లో నమోదు చేయాలని అన్నారు. లబ్ధిదారులకు బిల్లుల చెల్లింపులు ఆలస్యం జరగకుండా అధికారులు తగిన చర్యలు తీసుకోవాలని సూచించారు. 10860 ఇందిరమ్మ ఇండ్లు మంజూరు కాగా 9058 మార్క్ అవుట్, 1215 బేస్మెంట్, 748 గోడల వరకు, 4233 స్లాబ్ లెవెల్, 1746 ఇండ్ల నిర్మాణం పూర్తయ్యాయని తెలిపారు. ఈ సమావేశంలో జిల్లా స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ బి. రాజ గౌడ్, డిఆర్డివో రఘువరన్, జగిత్యాల ఆర్డీవో మధు సూదన్, హౌసింగ్ డిఈ భాస్కర్, మున్సిపల్ కమిషనర్లు, ఎంపిడివోలు, క్లస్టర్ ఇంచార్జిలు, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## జిల్లా వ్యాప్తంగా "అల్ఫోర్స్"...

**మొదటి పేజీ తరువాయి...**మాజీ జిల్లా ఉపాధ్యక్షులు ఇమ్రాన్ ఆధ్వర్యంలో కమాన్ సమీపాన అన్నదానం, జిల్లా యువజన కాంగ్రెస్ ఉపాధ్యక్షులు మునిగంటి అనిల్ కుమార్ ఆధ్వర్యంలో బస్టాండ్ దగ్గర అన్నదానం, ఎస్టీ సెల్ అధ్యక్షులు శ్రావణ్ నాయక్ గారి ఆధ్వర్యంలో చింతకుంటలో కేక్ కటింగ్, దేశ్రాజ్ పల్లి లో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు శ్రీనివాస్ రెడ్డి గారి ఆధ్వర్యంలో పండ్ల పంపిణీ.తెలంగాణ చౌక్ లో నిర్వహించిన కార్యక్రమానికి కరీంనగర్ కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు వైద్యుల అంజన్ కుమార్ గారు మరియు వివిధ ప్రదేశాల్లో నిర్వహించిన వేడుకలను స్థానిక నాయకులు పాల్గొని వేడుకలను జయప్రదం చేశారు.అదే విధంగా వీఎన్ఆర్ ఫౌండేషన్ సభ్యులు సైతం వివిధ ప్రదేశాల్లో స్వచ్ఛందంగా కార్యక్రమాలను నిర్వహించి వారి అభిమానాన్ని చాటుకున్నారు.

# ఎక్కడా లేని నిబంధనలతో ఇబ్బందులు

**మొదటి పేజీ తరువాయి....** ఉమ్మడి జిల్లా వ్యాప్తంగా ఎస్ఆర్ఓ కార్యాలయాల పరిధిలో ఉన్న ప్రభుత్వ నిబంధనలకు విరుద్ధంగా జగిత్యాలలో రిజిస్ట్రేషన్, మున్సిపల్ శాఖ వారు వ్యవహరిస్తున్న తీరు వల్ల పట్టణ ప్రజలు అనేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. రిజిస్ట్రేషన్ శాఖ నియమ నిబంధనల ప్రకారమే ఆస్తుల రిజిస్ట్రేషన్ చేయాల్సి ఉండగా, జిల్లాలో మాత్రం మున్సిపల్, రిజిస్ట్రేషన్ శాఖలు కొత్తగా నిబంధనలు అమలు చేస్తుండడంతో రిజిస్ట్రేషన్, మున్సిపాలిటీ కార్యాలయాల చుట్టు తిరిగి ప్రజాప్రతినిధులు, మధ్యదళారుల చేతుల్లో డబ్బులు పెట్టనిదే పని జరగడం లేదని పలువురు వాపోతున్నారు. ప్రభుత్వం అంతట డిజిటలైజేషన్ చేస్తూ, ఆన్లైన్ ద్వారా మాత్రమే క్రయ, విక్రయాలు, మార్పులు, చేర్పులు చేయాలనే నిబంధనలు ఉంటే ఇక్కడ మాత్రం ఇంకా మ్యానువల్గా రికార్డులనే నమ్ముకోవడంతో రిజిస్ట్రేషన్, మున్సిపాలిటీల నిబంధనలకు విరుద్ధంగా ప్రజలు కార్యాలయాల చుట్టు, దళారుల చుట్టు తిరగడం, పలు సందర్భాల్లో అందులోని డాక్యుమెంట్లు నఖలు ఉండడం వంటి ఇబ్బందులకు గురవుతున్నారు. రిజిస్ట్రేషన్ శాఖ ఐజి ఉత్తర్వులు, ఆశాఖ నిబంధనలు పాటించాల్సింది పోయి, స్థానిక అధికార యంత్రాంగం ఒత్తిడితో పని చేయడం, మున్సిపల్ శాఖ వారు కూడా తమ రికార్డులను డిజిటలైజేషన్ పూర్తి చేసుకున్న ఇంకా మ్యానువల్ రికార్డుల పై ఆధార పడడంతో రెండు శాఖల మధ్య పట్టణ ప్రజలు కార్యాలయాల చుట్టు తిరిగే పరిస్థితులు నెలకొన్నాయి. రాష్ట్రంలో ఎక్కడా లేని నిబంధనలను, ఆశాఖ ఉన్నతాధికారులు పరిశీలించి చర్యలు తీసుకోవాలంటున్నారు.

# సుందిల్లలో సర్ అవగాహన కార్యక్రమం నిర్వహణ

**-గ్రామపంచాయతీ కార్యాలయంలో అఖిలపక్ష సమావేశం.**
**-ప్రతి ఒక్కరు ఓటరు నమోదు ప్రక్రియకు సహకరించాలని పిలుపు.**
**-రామగిరి తహసీల్దార్ సుమన్ దిశానిర్దేశం**



చురకలు ప్రతినిధి కమాన్ పూర్ (సుందిళ్ల)జులై 08 : రామగిరి మండలంలోని సుందిల్ల గ్రామపంచాయతీ కార్యాలయంలో ప్రత్యేక సమగ్ర ఓటరు సవరణ సర్ కార్యక్రమంపై అవగాహన కల్పించేందుకు బిఎల్ఓ,బిఎల్ఏ లతో పాటు అఖిలపక్ష సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి రామగిరి మండల తహసీల్దార్ సుమన్ హాజరై సర్ కార్యక్రమం ఉద్దేశ్యం,ఓటరు నమోదు, మార్పులు,తొలగింపులు, సవరణల ప్రక్రియపై వివరంగా అవగాహన కల్పించారు.ఈ సందర్భంగా తహసీల్దార్ సుమన్ మాట్లాడుతూ... ప్రజాస్వామ్యంలో ఓటు హక్కు అత్యంత విలువైనదని, అర్హులైన ప్రతి ఒక్కరూ ఓటరు జాబితాలో తమ పేర్లు నమోదు చేసుకునేలా సహకరించాలని కోరారు.అలాగే గ్రామస్థులు, అన్ని పార్టీల ప్రజా ప్రతినిధులు,అన్ని రాజకీయ పార్టీల నాయకులు,బూత్ స్థాయి అధికారులు సమన్వయంతో పనిచేసి ఓటరు నమోదు ప్రక్రియను విజయవంతం చేయాలని సూచించారు.సమావేశంలో ఓటరు జాబితా సవరణలకు సంబంధించిన సందేహాలను నివృత్తి చేసి,అవసరమైన పత్రాలు,దరఖాస్తు విధానంపై కూడా అధికారులు వివరించారు.ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ ముస్కుల నరేందర్ రెడ్డి,ప్రజాప్రతినిధులు,వివిధ రాజకీయ పార్టీల నాయకులు, అధికారులు,బీఎల్వోలు, బిఎల్ఏ లు,గ్రామస్థులు పాల్గొన్నారు.

# గ్రామపంచాయతీ కార్యాలయంలో అఖిలపక్ష సమావేశం




చురకలు ప్రతినిధి ఎల్లారెడ్డి పేట జూలై 08 : కోర్టులలోని కేసులను పరస్పర రాజీ ద్వారా పరిష్కరించుకోవడం వల్ల ఇరుపక్షాలకు సమయం, ఖర్చు ఆదా కావడంతో పాటు, దీర్ఘకాలిక న్యాయ ప్రక్రియ నుండి ఉపశమనం లభిస్తుందని జిల్లా ప్రధాన న్యాయమూర్తి, జిల్లా న్యాయ సేవాధికర సంస్థ అధ్యక్షురాలు . పి.నీరజ అన్నారు. బుధ వారం జిల్లా కోర్టు ప్రాంగణంలో ఈ నెల 18వ తేదీన నిర్వహించే స్పెషల్ లోక్ అదాలత్ కార్యక్రమం గురించి జిల్లా న్యాయవాదులు మరియు బ్యాంకర్లతో సమీక్ష సమావేశం నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర న్యాయ సేవాధికర సంస్థ, హైదరాబాద్ వారి ఆదేశాల మేరకు నెగోషియబుల్ ఇన్స్ట్రుమెంట్స్ చట్టం(ఎన్ ఐ యాక్ట్ ) కేసుల త్వరితగతిన పరిష్కారం కోసం రాష్ట్రవ్యాప్తంగా ప్రత్యేక లోక్ అదాలత్ ను18.07.2026 మరియు 21.11.2026 తేదీలలో నిర్వహించనున్నట్లు తెలిపారు. జిల్లా పరిధిలోని ఎన్.ఐ. యాక్ట్ (చెక్ బౌన్స్) కేసులలోని ఫిర్యాదుదారులు, ప్రత్యర్థులు, బ్యాంకులు, ఆర్థిక సంస్థలు, ప్రైవేట్ సంస్థలు, న్యాయవాదులు మరియు సంబంధిత కక్షిదారులు ఈ ప్రత్యేక లోక్ అదాలత్ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ సమావేశంలో పోక్సో కోర్టు న్యాయమూర్తి రాధిక జైస్వాల్, సీనియర్ సివిల్ జడ్జి, సిరిసిల్ల/ఇన్చార్జి కార్యదర్శి డిఎల్ఎస్ ఎ . పి.లక్ష్మణాచారి, జూనియర్ సివిల్ జడ్జి కుమారి మేఘన, వేములవాడ బార్ అసోసియేషన్ అధ్యక్షులు శ్రీ.పిట్టల మనోహర్, సిరిసిల్ల బార్ అసోసియేషన్ సెక్రటరీ సిహెచ్ . వెంకటయ్య, న్యాయవాదులు పాల్గొన్నారు

# మంథనిలో మద్యం వైన్స్‌ల రాజ్యం



**మంథని, జూలై 8 (చురకలు ప్రతినిధి):** మంథని పట్టణంలో మద్యం షాపులు నిబంధనలను ఉల్లంఘించే వ్యాపారం చేస్తున్న సంబంధిత ఎక్సైజ్ శాఖల అధికారులు కునుకుపాటు నిద్రపోతున్నారని ఆరోపణలు వెల్లువెత్తుతున్నాయి. ప్రధాన రోడ్డుపై ఉన్న మహాలక్ష్మి వైన్స్ తో పాటు ఇతర మద్యం దుకాణాల్లో పర్మిట్ రూమ్ పేరుతో అక్రమంగా స్నాక్స్ అమ్ముతూ ప్రజల ఆరోగ్యంతో చెలగాటమాడుతున్నారని స్థానికులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. వివరాల్లోకి వెళితే తెలంగాణ ఎక్సైజ్ యాక్ట్ 1968 ప్రకారం మద్యం దుకాణంలో లోపల తాగడం ఆహారం అమ్మడం నిషేధం అయితే మంథని మహాలక్ష్మి వైన్స్ లో మాత్రం పక్కనే టేబుల్స్ వేసి పకోడీలు, వేరుశనగ వంటి స్నాక్స్ విక్రయిస్తున్నారు. వంట చేసే ప్రదేశం అపరిశుభ్రంగా, నాణ్యతలేని నూనెతో నిండి ఉంది. వైన్స్ లో క్లీనింగ్ లేకపోవడం వల్ల పక్కనే ప్లాస్టిక్ బాటిల్స్ పగిలిన బీర్ సీసాలు, కాగితాలతో చెత్తకుప్పలుగా పేరుకుపోయాయి. దీం తో దుర్వాసన వల్ల దోమలు, ఈగలు పెరిగి మద్యం తాగుతున్న సమయంలో సేవిస్తున్న గ్లాస్ లో పడి అంటూ వ్యాధుల ప్రమాదం నెలకొంది. నిబంధనల ప్రకారం పర్మిట్ రూమ్ లేదా బార్ నిర్వహించాలంటే ఎక్సైజ్ శాఖ ఎఫ్ ఎల్ -2 లెసెన్స్ తప్పనిసరి కానీ మంథని లో నిర్వహించే వైన్స్ షాప్ లు మాత్రం నిబంధనలకు విరుద్ధంగా పర్మిట్ రూమ్ లు ఏర్పాటు చేసి కనీస ప్రమాణాలు పాటించకుండా అపరిశుభ్రంగా కంపు వాసనల మధ్య మద్యం ప్రియులకు ఆహార పదార్థాలు విక్రయిస్తున్న ఏ ఒక్క వైన్సు ను గానీ అందులో పర్మిట్ రూమ్ ను గానీ ఫుడ్ సేఫ్టీ అధికారులు తనిఖీలు నిర్వహించడం లేదు. మద్యం ప్రియులు అపరిశుభ్రతల మధ్య మద్యం సేవించి అనారోగ్యం బారిన పడకముందే సంబ ధిత అధికారులు అనుమతిలేని పర్మిట్ రూములను సీజ్ చేయాలని స్నా క్స్ అమ్ముతు ప్రజల ఆరోగ్యంతో చెల గా టం ఆడుతున్నారని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

# ఎస్.ఐ.ఆర్ ప్రక్రియను పకడ్బందీగా నిర్వహించాలి

**-జగిత్యాల జిల్లా కలెక్టర్ బి. సత్యప్రసాద్**



**చురకలు ప్రతినిధి, జగిత్యాల, జూలై 8 :** ప్రత్యేక ఓటరు జాబితా సవరణ కార్యక్రమాన్ని పారదర్శకంగా, సమర్థవంతంగా నిర్వహించి అర్హులైన ప్రతి ఓటరికి అవకాశం కల్పించాలని జిల్లా కలెక్టర్ బి.సత్య ప్రసాద్ అధికారులను ఆదేశించారు.బుధవారం జగిత్యాల పట్టణంలోని 37వార్డులో బీఎల్వోలు ఇంటింటికి వెళ్లి ఎస్ఐఆర్ ఫారాలను పంపిణీ చేస్తున్న విధానాన్ని ఆకస్మికంగా పరిశీలించారు.ఈ సందర్భంగా బీఎల్ వోలు ఓటర్లకు ఫారాల పంపిణీ, వివరాల నమోదు, అవగాహన కల్పన తదితర అంశాలను క్షేత్రస్థాయిలో పరిశీలించి పలు సూచనలు చేశారు.ప్రతి ఇంటిని తప్పని సరిగా సందర్శించి అర్హులైన ఓటర్లకు ఫారాలను అందజేయాలని, ఓటర్ల సందేహాలను నివృత్తి చేస్తూ ఎస్ఐఆర్ ప్రక్రియపై పూర్తి అవగాహన కల్పించాలని సూచించారు.ఓటరు జాబితా సవరణ ప్రక్రియలో ఎలాంటి పొరపాట్లకు తావులేకుండా నిబంధనల ప్రకారం పని చేయాలన్నారు.ఓటర్ల నుంచి అందిన ఫారాలను నిర్ణీత గడువులోగా స్వీకరించి,వివరాలను క్షుణ్ణంగా పరిశీలించాలని,అర్హులైన ప్రతి ఒక్కరి పేరు ఓటరు జాబితాలో ఉండేలా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ప్రజలు కూడా ఈ ప్రక్రియలో చురుకుగా పాల్గొని సరైన సమాచారం అందించాలని కోరారు.ఈ కార్యక్రమం లో జగిత్యాల ఆర్డీఓ మధుసూదన్, మున్సిపల్ కమిషనర్ సత్య ప్రణవ్, బి.ఎల్.వోలు తదితరులు పాల్గొన్నారు.

## ఉరివేసుకుని యువకుడి మృతి



**చురకలు విలేకరి ఇబ్రహింపట్నం జులై (08) :** జగిత్యాల జిల్లా ఇబ్రహింపట్నం పోలీసు స్టేషన్ పరిది లోని మేడిపల్లి గ్రామానికి చెందిన కాశబోయిన అరుణ్ (35) ఉరి వేసుకోని మృతిచెందినట్లు ఇబ్రహింపట్నం ఎస్ ఐ నవిన్ కుమార్ బుధవారం తెలిపారు. ఎస్ ఐ తెలిపిన వివరాల ప్రకారం పది రోజుల క్రితం కాశ బోయిన అరుణ్ కి అతని భార్య అయిన రోజా లమధ్య చిన్న గొడవ జరగగా అతని భార్య అయిన రోజా తన ముగ్గురు పిల్లలతో ఆమె తల్లిగారిల్లు మెండోరా గ్రామాని కి వెళ్ళి పిల్లలతో పాటుగా పది రోజుల నుండి అక్కడే ఉంటుంది. తన భార్య తన ఇంటికి రావడం లేదని మనస్థాపం చెందిన మృతుడు ఇంట్లో ఎవరు లేని సమయంలో మంగళవారం అతని ఇంట్లో ఉరి పెట్టుకొని మరణించినాడు అరుణ్ మృతి పై ఎవరిపై ఎలాంటి అనుమానం లేదని అతని పెద్దనాన్న అయినా కాశబోయిన బాబయ్య ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు ప్రారంబించినట్లు ఎస్ ఐ తెలిపారు.

# అదృష్టమైన పురోహితుడి మృతి



**-ఎర్దండిలో విషాదం ఛాయలు**
**-మూడు రోజుల క్రింద అదృశ్యం...మృత దేహంగా లభ్యం**
**-గ్రామ పూజారి కోసం గ్రామస్తుల గాలింపు చర్యలు**



**చురకలు విలేకరి ఇబ్రహీంపట్నం జులై (08) :** జగిత్యాల జిల్లా ఇబ్రహీంపట్నం మండలం లోని ఎర్దండి గ్రామంలోని పూజారిగా పనిచేస్తున్న కులకర్ణి ప్రణవ నరహరి (26) అనే అర్చకుడు ఆదివారం సాయంత్రం అదృశ్యమయ్యాడు.తండ్రి దత్తాత్రేయ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసిన ఇబ్రహీంపట్నం పోలీసులు గత నాలుగు రోజులుగా గాలింపు చర్యలు చేపట్టారు. కాగా నేడు బుధవారం గ్రామ పూజారి కోసం మేమంతా ఏకమైతమంటూ గ్రామ శివారు, పొలిమేరలో, గోదావరి నది వైపు వెతుకుతున్న క్రమంలో ప్రణవ్ నరహరి శవమై తేలడు. మృతుడు ప్రణవ్ నరహరి సొంత గ్రామం మెదక్ జిల్లా నివాసి కాగా ఎర్దండి లోని అమ్మమ్మ దగ్గర ఉంటూ అదే గోదావరి నది తీరాన కొలువై ఉన్న గంగా మాత ఆలయం,శ్రీరాములవారి దేవాలయాల్లో పూజలు చేస్తుంటాడు.చిన్న వయసులోనే పూజలు చేస్తు గ్రామస్తులతో చురుగ్గా ఉండే పూజారి గోదావరిలో శివమణి తేలడంతో ఇటు కుటుంబ సభ్యులు గ్రామస్తులు కన్నీరు అవుతున్నారు.

## ఆడబిడ్డకు భోనగిరి వారి కళ్యాణ కానుక



**చురకలు విలేకరి ఇబ్రహింపట్నం జులై (08) :** ప్రతి ఇంటికి ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ పథకాలతో పాటు, తమ గ్రామ పుట్టింటి ఆడబిడ్డకు గ్రామ సర్పంచ్ గా కళ్యాణ కానుకగా రూపాయలు 5016 అందించాలనే అలోచనతో జగిత్యాల జిల్లా ఇబ్రహింపట్నం మండలం కేశాపూర్ సర్పంచ్ దంపతులు భోనగిరి స్వాతి- భుమేష్ దంపతులు నూతన పథకం ను స్వయంగా ప్రవేశపెట్టారు. కళ్యణ కానుక ను బుధవారం గ్రామానికి చెందిన అరపల్లి గంగాధర్-దేవాయిల కుమార్తె వాసవి-గణేష్ ల వివాహం జరగగా దంపతులకు లకు కానుక అందచేశారు.ఇప్పటి కి రెండవ కళ్యణ కానుక అందచేసినట్లు భుమేష్ తెలిపారు. ఈకార్యక్రమంలో గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

## తిమ్మాపుర్‌లో గంగమ్మ తల్లికి మొక్కులు



**చురకలు విలేకరి ఇబ్రహింపట్నం జులై (08) :** జగిత్యాల జిల్లా ఇబ్రహీంపట్నం మండలంలోని తిమ్మపూర్ గ్రామంలో గంగపుత్ర సంఘం ఆధ్వర్యంలో గంగమ్మ తల్లి కి బుధవారం ఘనంగా బోనాలు సమర్పించారు.ఈ సందర్భంగా గంగపుత్రులు గ్రామంలోని ప్రధాన వీధుల గుండా గొళ్ళెంలతో , డప్పు వాయిధ్యాలతో, ఆట పాటలతో మహిళల మంగళ హారతులు, బోనాల నడుమ వేడుకగా బయల్దేరి గంగమ్మ దేవాలయంకు చేరుకొని గంగమ్మ తల్లి కి మొక్కులు చెల్లించుకొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. గంగాపుత్రుల కోలాటలు ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి. గ్రామభివృద్ధి సంఘం ఆధ్వర్యంలో అమ్మవారికి మొక్కులు చెల్లించారు. ఈ కార్యక్రమంలో గంగపుత్ర సంఘం అధ్యక్షుడు చిట్యాల రాజేందర్, ఉపాధ్యక్షుడు తోపారపు ప్రసాద్, కార్యదర్శి తోపారపు మల్లేష్,చిట్యాల మోహన్,సభ్యులు నడ్పి నర్సయ్య, సాగర్, సురేందర్, జితేందర్, అఖిల్, గోపి, మహేందర్, లక్ష్మి నర్సయ్య, గ్రామ వీడీసీ అధ్యక్షుడు చిట్యాల భూమారెడ్డి, కాటిపెల్లి రాజారెడ్డి, బోడ రమేష్, గ్రామస్తులు, మహిళలు తదితరులు పాల్గొన్నారు.



## బ్లాక్ మార్కెట్ ను అరికట్టేందుకు
# కఠిన చర్యలు తీసుకోవాలి

**-మాజీ జడ్పీ చైర్ పర్సన్ దావ వసంత సురేష్**



**చురకలు ప్రతినిధి, జగిత్యాల, జూలై 8 :** బ్లాక్ మార్కెట్‌ను అరికట్టేందుకు కఠినచర్యలు తీసుకోవాలని మాజీ జడ్పి చైర్ పర్సన్ దావ వసంత సురేష్ డిమాండ్ చస్తారు. బుధవారం జగిత్యాల జిల్లా వ్యవసాయ అధికారి నిర్వహించిన ఫోన్-ఇన్ కార్యక్రమంలో పాల్గొన్న జగిత్యాల జిల్లా తొలి జడ్పీ చైర్పర్సన్ దావ వసంత సురేశ్ రైతుల సమస్యలను ప్రస్తావిస్తూ ప్రభుత్వాలపై విమర్శలు చేశారు.ఈ సందర్భంగా దావ వసంత మాట్లాడుతూ గతంలో డీఏపీ ఎరువు ధర రూ.1,350 ఉండగా ప్రస్తుతం రూ.2,100కు పెరిగిందని, ఎరువుల ధరల పెంపుతో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు రైతులపై తీవ్ర భారం మోపుతున్నాయని ఆరోపించారు. షాపుల్లో యూరియా అందుబాటులో లేకపోయినా యాప్లో మాత్రమే చూపించడం వల్ల రైతులు ఇబ్బందులు పడుతున్నారని అన్నారు. రేవంత్ రెడ్డి ప్రభుత్వం యాప్లో యూరియా అందుబాటులో ఉందని చూపిస్తూ రైతులను తప్పుదోవ పట్టిస్తోందని విమర్శించారు. నకిలీ విత్తనాల విక్రయాలు కొనసాగుతున్నాయని, గతంలో కేసీఆర్ ప్రభుత్వం నకిలీ విత్తనాలు విక్రయించిన వారిపై పీడీ యాక్ట్ కింద చర్యలు తీసుకుందని గుర్తు చేశారు. రైతులు సాగు చేస్తున్న పంటలకు అనుగుణంగా అవసరమైన విత్తనాలు, ఎరువులను అందుబాటులో ఉంచాలని, పెరిగిన ఎరువుల ధరలను వెంటనే తగ్గించాలని, బ్లాక్ మార్కెట్ను అరికట్టేందుకు కఠిన చర్యలు తీసుకోవాలని రైతుల పక్షాన ఆమె డిమాండ్ చేశారు.

## గంటల వ్యవధిలోనే
# తీరిన ఇందిరానగర్ నీటి కష్టాలు



**-స్పందించిన కాంగ్రెస్ పార్టీ 3వ వార్డు ఇంచార్జి బర్ల సూరి**

**చురకలు విలేకరి, మెట్‌పల్లి, జూలై 8 :** మున్సిపాలిటీ పరిధిలోని 3వ వార్డు ఇందిరానగర్ కాలనీలో గత కొన్ని రోజులుగా ఎదుర్కొంటున్న తాగునీటి సమస్యకు తెరపడింది. కాలనీకి సరఫరా అయ్యే మిషన్ భగీరథ ప్రధాన పైప్‌లైన్ బ్లాక్ కావడంతో స్థానికులు నీటి కొరతతో తీవ్ర ఇబ్బందులు పడ్డారు. కాలనీవాసుల కష్టాలను గమనించిన 3.వ వార్డు కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి బర్ల సూరి తక్షణమే స్పందించారు. సమస్య తీవ్రతను ఆయన ఫోన్ ద్వారా స్థానిక మున్సిపల్ కమిషనర్ దృష్టికి తీసుకెళ్లారు. బర్ల సూరి విజ్ఞప్తిపై మున్సిపల్ యంత్రాంగం వెంటనే కదిలింది. సంబంధిత మున్సిపల్ సిబ్బంది కాలనీకి చేరుకుని, బ్లాక్ అయిన పైప్ లైన్‌ను యుద్ధప్రతిపాదికన మరమ్మత్తు చేశారు.జనం పడుతున్న ఇబ్బందులను అర్థం చేసుకుని, గంటల వ్యవధిలోనే తాగునీటి సమస్యను పరిష్కరించేలా చొరవ చూపిన కాంగ్రెస్ నాయకుడు బర్ల సూరికి 3.వ వార్డు కాలనీ ప్రజలు ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు.

# సీజనల్ వ్యాధుల నివారణకు ప్రతి ఒక్కరు సహకరించాలి

**-ప్రతి ఇంటిని తనిఖీ చేస్తూ దోమల నివారణ చర్యలు ముమ్మరం చేయాలి**

**-జగిత్యాల జిల్లా కలెక్టర్ బి. సత్యప్రసాద్**



**చురకలు ప్రతినిధి, జగిత్యాల, జూలై 8 :** వర్షాకాలంలో సీజనల్ వ్యాధులు ప్రబలకుండా అన్ని శాఖలు సమన్వయంతో పనిచేసి క్షేత్రస్థాయిలో సమర్థవంతమైన చర్యలు చేపట్టాలని జిల్లా కలెక్టర్ బి.సత్యప్రసాద్ అధికారులను ఆదేశించారు.బుధవారం జగిత్యాల మున్సిపల్ పరిధిలోని 8వ వార్డును సందర్శించిన జిల్లా కలెక్టర్ పారిశుద్ధ్య నిర్వహణ,డ్రై డే కార్యక్రమాలు,యాంటీ లార్వా చర్యలు, ఫీవర్ సర్వేలు,దోమల నివారణ చర్యలను ప్రత్యక్షంగా పరిశీలించారు. పలు వార్డుల ప్రజలకు అవగాహన కల్పిస్తున్న ఆశా కార్యకర్తలు,ఆరోగ్య సిబ్బంది,మున్సిపల్ సిబ్బందితో మాట్లాడి చేపడుతున్న చర్యలను తెలుసుకున్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ బి. సత్యప్రసాద్ మాట్లాడుతూ జిల్లాలో డెంగ్యూ, చికున్యా, మలేరియా వంటి సీజనల్ వ్యాధులను పూర్తిగా అదుపులోకి తీసుకురావాలంటే ప్రతి ఇంటిని పరిశీలించడం అత్యంత అవసరమన్నారు.ఇళ్లలో పాత టైర్లు, కూలర్లు,పూల కుండీలు,కొబ్బరి చిప్పలు, ఖాళీ సీసాలు,నీరు నిల్వ ఉండే పాత్రలు వంటి వాటిని గుర్తించి వెంటనే తొలగించాలని ఆదె శించారు.దోమల లార్వా పెరిగే ప్రాంతాల్లో యాంటీ లార్వా స్ప్రేరు,ఆయిల్ బాల్స్ వినియోగించాలని సూచించారు.ప్రతి రోజు డ్రై డే కార్యక్రమాలను సమర్థవంతంగా నిర్వహించాలని, ఫీవర్ సర్వేలను నిరంతరం కొనసాగిస్తూ జ్వర లక్షణాలు ఉన్నవారిని వెంటనే పరీక్షలకు పంపించాలని తెలిపారు.ఫీల్డ్ స్థాయిలో జరుగుతున్న వాస్తవ పరిస్థితులనే నివేదికలుగా సమర్పించాలని,తప్పుడు సమాచారం ఇవ్వకుండా అధికారులు బాధ్యతాయుతంగా వ్యవహరించాలని స్పష్టం చేశారు.ప్రజల్లో పరిశుభ్రతపై మరింత అవగాహన కల్పించాలని, మన పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకుందాం సీజనల్ వ్యాధులను దూరం చేద్దాం అనే సందేశాన్ని ప్రతి ఇంటికి చేరేలా ప్రచార కార్యక్రమాలు నిర్వహించాలని సూచించారు. చెత్త సేకరణ వాహనాలు, మైకింగ్ ద్వారా విస్తృత ప్రచారం చేపట్టాలని ఆదేశించారు. వీధి ఆహార విక్రేతల వద్ద పరిశుభ్రత పాటించేలా చర్యలు తీసుకోవాలని, ప్రభుత్వ ఆసుపత్రుల్లో అవసరమైన మందులు, పరీక్షా కిట్లు, వైద్య సామగ్రి తగినంత అందుబాటులో ఉండేలా చూడాలని అధికారులను ఆదేశించారు. ఈ పరిశీలనలో జగిత్యాల ఆర్డీఓ మధుసూదన్, డిప్యూటీ డిఎంహెచ్వో శ్రీనివాస్, జైపాల్ రెడ్డి, మున్సిపల్ కమిషనర్ సత్య ప్రణవ్, మున్సిపల్ చైర్మన్ సమీండ్ల వాణి, సంబంధిత శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.



# బాలకార్మికులను పనిలో పెట్టుకోవడం చట్టరీత్యా నేరం

**-జగిత్యాల జిల్లా ఎస్పీ అశోక్ కుమార్**

**-ఆపరేషన్ ముస్కాన్-12 లో భాగంగా ఇటుక బట్టీలను ఆకస్మిక తనిఖీ చేసిన జిల్లా ఎస్పీ**



**చురకలు ప్రతినిధి,జగిత్యాల,జూలై 8 :** బాలకార్మికులను పనిలో పెట్టుకోవడం చట్టరీత్యా నేరమని జగిత్యాల జిల్లా ఎస్పీ అశోక్ కుమార్ అన్నారు. ఆపరేషన్ ముస్కాన్-12 కార్యక్రమంలో భాగంగా జిల్లాలోని విఆర్కె కాలేజ్ వద్ద ఇటుక బట్టీని జిల్లాఎస్పీ అశోక్ కుమార్ ఆకస్మిక తనిఖీ చేశారు.ఈ సందర్భంగా అక్కడ పనిచేస్తున్న కార్మికుల పరిస్థితిని పరిశీలించి,బాలలను పనిలో నియమించారా లేదా అనే అంశంపై ప్రత్యేకంగా ఆరా తీశారు.ఈ సందర్భం గా జిల్లా ఎస్పీ మాట్లాడుతూ బాల కార్మికులను పనిలో పెట్టుకోవడం చట్టరీత్యా శిక్షార్హమైన నేరమన్నారు. ప్రతి చిన్నారికి విద్య, ఆరోగ్యం, సురక్షిత బాల్యం రాజ్యాంగం కల్పించిన హక్కులని, వాటిని హరించే హక్కు ఎవరికీ లేదన్నారు. ఆర్థిక ఇబ్బందులను ఆసరాగా చేసుకుని చిన్నారులను పనిలో పెట్టుకోకూడదన్నారు. 14 సంవత్సరాల లోపు పిల్లలను ఏ వాణిజ్య సంస్థలోనైనా, హోటళ్లు, టీ దుకాణాలు, గ్యారేజీలు, వర్క్ షాప్లు, ఇటుక బట్టీలు, పరిశ్రమలు, గృహ సేవలు లేదా ఇతర ఉపాధి రంగాల్లో పనిలో పెట్టుకోవడం పూర్తిగా నిషేధించబడిందన్నారు.ఆపరేషన్ ముస్కాన్-12ద్వారా బాలకార్మికులు ,వీధి బాలలు,తప్పిపోయిన చిన్నారులు, బలవంతపు శ్రమకు గురవుతున్న పిల్లలను గుర్తించి రక్షించడం, వారికి విద్య, వైద్యం, పునరావాసం కల్పించడం ప్రధాన లక్ష్యమని తెలిపారు.ఈ కార్యక్రమంలో పోలీసులు, మహిళా మరియు శిశు సంక్షేమశాఖ,కార్మిక శాఖ, విద్యాశాఖ,జిల్లా బాలల పరిరక్షణ విభాగం తదితర శాఖలు సమన్వయం తో పనిచేస్తున్నాయని పేర్కొన్నారు. ఎక్కడైనా బాలకార్మికులు పనిచేస్తున్నట్లు గమనించినా, బలవంతపు శ్రమకు గురవుతున్న చిన్నారుల గురించి సమాచారం తెలిసినా వెంటనే డయల్ 100 లేదా చైల్డ్ హెల్ప్ లైన్ 1098 లేదా సమీప పోలీస్ స్టేషన్కు సమాచారం అందించాలని విజ్ఞప్తి చేశారు. ఈ ఆకస్మిక తనిఖీల్లో అసిస్టెంట్ లేబర్ ఆఫీసర్ అనిల్ కదం, డిసిపివో సురేష్, ఎస్.ఐ కుమారస్వామి, సంబంధిత శాఖల అధికారులు, పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.

# "మా అభాగ్యుల" వృద్ధాశ్రమంలో దుప్పట్లు, పండ్ల పంపిణీ

**చురకలు ప్రతినిధి ఎల్లారెడ్డిపేట జూలై 08 :** గంభీరావుపేట మండలం లోని "మా అభాగ్యుల "వృద్ధాశ్రమంలో చికోడు గ్రామానికి చెందిన కరెడ్ల తిరుమల తిరుమల్ రెడ్డి దంపతుల కుమారుడు, నవీన్ రెడ్డి పుట్టినరోజు సందర్భంగా ఓ దాతృత్వ కార్యక్రమాన్ని నిర్వహిస్తూ "మా అభాగ్యుల" వృద్ధాశ్రమంలోని వృద్ధులకు 40,000 విలువ గల దుప్పట్లు, టవాలా,ప్లేటు గ్లాసు పండ్లను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా వృద్ధుల ఆశీర్వాదాలు తీసుకుని వారి యోగక్షేమాలను అడిగి తెలుసుకున్నారు.ఈ సందర్భంగా మా అభాగ్యుల నిర్వాహకులు మల్లు గారి నర్సాగౌడ్ మాట్లాడుతూ, పుట్టినరోజులను ఆడంబరంగా జరుపుకోవడం కంటే సమాజానికి ఉపయోగపడే సేవా కార్యక్రమాలు నిర్వహించడం ఎంతో గొప్ప విషయమని కొనియాడారు. ఈ కార్యక్రమంలో మేజర్ గ్రామపంచాయతీ సర్పంచ్ మల్లు గారి పద్మ, చికోడు గ్రామ సర్పంచ్ బొమ్మన ఆంజనేయులు, మాజీ ఉపసర్పంచ్ నాగరాజు, మాజీ ఎంపిటిసి లక్ష్మణ్, వార్డ్ మెంబర్ పెద్ద వెంకటస్వామి కుటుంబ సభ్యులు, స్నేహితులు, స్థానిక ప్రజాప్రతినిధులు




మరియు పలువురు ప్రముఖులు పాల్గొన్నారు.

## జగిత్యాల కమిషనర్ సంతకం ఫోర్జరీ

**-బకాయి ఉన్నా రిజిస్ట్రేషన్**

**-పోలీసులకు ఫిర్యాదు చేసిన కమిషనర్**

**చురకలు ప్రతినిధి, జగిత్యాల, జూలై 8 :** మున్సిపల్ కమిషనర్ సత్య ప్రణవ్ సంతకాన్ని ఫోర్జరీ చేసి ఓ ఇంటికి రిజిస్ట్రేషన్, మ్యుటేషన్ చేసిన ఘటన కలకలం రేపింది. పట్టణంలోని ఓ ఇంటిపై 52 వేల రూపాయల ఆస్తి పన్ను బకాయి ఉండగానే ఫోర్జరీ పత్రాలతో రిజిస్ట్రేషన్ చేశారు. విషయం తెలిసిన వెంటనే కమిషనర్ జగిత్యాల పట్టణ పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేసినట్లు టౌన్ ఇన్స్ పెక్టర్ కరుణాకర్ తెలిపారు. ఫోర్జరీకి పాల్పడిన వారిపై, ఈ ప్రక్రియలో అధికారుల పాత్రపై విచారణ చేస్తామని, ఇలాంటి ఘటనలు పునరావృతం కాకుండా చర్యలు తీసుకుంటామని కమిషనర్ సత్య ప్రణవ్ పేర్కొన్నారు.

## అటవీ భూముల చదునుపై అటవీ శాఖ హెచ్చరిక



**చురకలు విలేకరి,మెట్‌పల్లి రూరల్, జూలై 8 :** అటవీ సంపదకు నష్టం కలిగించేలా అక్రమంగా అటవీ భూములను చదును చేస్తే చట్టపరమైన చర్యలు తప్పవని అటవీ క్షేత్రధికారి పద్మారావు తెలిపారు.ఈ మేరకు మండలంలోని రంగారావుపేట పరిధిలోని అటవీ సంపాదకు నష్టం వట్టిలేలా రిజర్వు అటవీ భూములలో చట్టలకు వ్యతిరేకంగా పనులు చేస్తే అధికారులకు తెలుపాలని సర్పంచ్ బాలరాజ్ కు నోటీస్ అందజేశారు.ఈ సందర్భంగా ట్రాక్టర్లు,జెసిబి, బులడోజర్ ఇతర వాహనాలతో భూములను చదును చేసిన దున్నీనా తెలంగాణ అటవీ శాఖ సంరక్షణ చట్టం 1972,1984 ప్రకారం వాహనాలను సిజ్ చేసి నేరలకు పాల్పడిన వారిపై క్రిమినల్ కేసులు నమోదు అవుతాయని వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని తెలిపారు. ఇందులో సర్పంచ్ గుర్రం బాలరాజ్, ఉపసర్పంచ్ పెద్ద రాజన్న,పాలక వర్గం ఫారెస్ట్ అధికారులు ఉన్నారు.

## ప్రభుత్వ పాఠశాలలో ఆకతాయిల హంగామా

**-ప్రభుత్వ ఆస్తులకు రక్షణ కరువు**



**చురకలు విలేకరి, మల్లాపూర్, జూలై 8 :** మండలంలోని సిరిపూర్ గ్రామంలోని ప్రభుత్వ పాఠశాలలో ఆకతాయిలు హంగామా సృష్టించారు. విద్యార్థులకు ప్రభుత్వం ఉచితంగా విద్యను అందజేస్తూ విద్యాభ్యాసానికి దేవాలయంగా నిలిస్తున్న పాఠశాల గేటును విరగొట్టి హంగామా సృష్టించారు. ప్రభుత్వ ఆస్తులను ధ్వంసం చేసిన వారిని గుర్తించి వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని గ్రామస్తులు కోరుతున్నారు. ఇలాంటి ఘటనలు జరుగకుండా ప్రభుత్వ చట్టపరమైన చర్యలు తీసుకొని ప్రభుత్వ ఆస్తులకు రక్షణ కరువైందని వాటిని కాపాడాల్సిన అవసరం ఎంతైనా ఉందని పలువురు ప్రజాప్రతినిధులు ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తున్నారు.

## సీఎం సహాయ నిధి చెక్కుల పంపిణీ



**చురకలు విలేకరి, జగిత్యాల, జూలై 8 :** పట్టణానికి చెందిన 9 మంది లబ్ధిదారులకు ముఖ్యమంత్రి సహాయ నిధి (సీఎంఆర్ఎఫ్) ద్వారా మంజూరైన రూ.3.60 లక్షల విలువైన చెక్కులను జగిత్యాల ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్ కుమార్ ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో పంపిణీ చేశారు.జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు గాజంగి నందయ్యతో కలిసి ఎమ్మెల్యే లబ్ధిదారులకు చెక్కులను అందజేశారు.అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ సీఎం సహాయ నిధి పేద,ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొంటున్న కుటుంబాలకు ఎంతో ఊరటనిస్తోందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో జగిత్యాల పట్టణ కాంగ్రెస్ నాయకులు,పార్టీ కార్యకర్తలు, లబ్ధిదారులు పాల్గొన్నారు.

# ఏఈఓ లోపాలతో రైతు భరోసా నిలిపివేత

**-రాజ్యాంగ పరిరక్షణ వేదిక డిమాండ్**



**చురకలు ప్రతినిధి,నిర్మల్, జూలై, 08 :** ఈరోజు నిర్మల్ జిల్లా వ్యవసాయ శాఖ అధికారి అంజి ప్రసాద్ ని కలిసి వినతిపత్రం అందించడం జరిగింది. అనంతరం శ్రీనివాస్ఆచార్యమాట్లాడుతూ పంట వివరాలు ప్రభుత్వ పోర్టల్ లో నమోదు చేసే అధికారం రైతుకు లేదు కాబట్టి అది పూర్తి బాధ్యత ఏఈఓ వ్యవసాయ శాఖ అధికారులదే కాబట్టి అధికారి నమోదు చేయకపోవడం వల్ల అమాయక రైతులకు జిల్లా రాష్ట్రవ్యాప్తం గా నిరాకరించడం. సహజ న్యాయ సూత్రాలకు విరుద్ధం. ఒక అధికారికి అనేక గ్రామాలు వేల ఎకరాలు ఉంటాయి ప్రతి పొలాన్ని ప్రత్యక్షంగా పరిశీలించడం సాధ్యం కాకపోయినా వారు గ్రామపంచాయతీలో కొంతమంది రైతులు అడిగి నమోదు చేయడం. ఆ సమయంలోలేని రైతుల పంట నమోదు తను ఇష్టానుసారంగా చూపించడం ఏ ప్రామాణికం గా చెల్లుబాటు అవుతుంది. నమోదు లోపం వల్ల రైతును శిక్షించడం తగదు.మరియు రైతు భరోసా అనేది ప్రస్తుత వానాకాలం సాగు పెట్టుబడి కోసం ఇచ్చే సహాయం కానీ గత సీజన్ల నమోదు ఆధారం గా నిర్ణయించడం ఎంత వరకు సరి అయింది.ఈ విధానం వల్ల నిజంగా సాగుచేస్తున్న రైతులు నష్టపోతున్నారు.రైతుభరోసా కోల్పోవడం .చాలా బాధాకరం.దీనిపై వెంటనే రాష్ట్ర ప్రభుత్వం జిల్లాల వారీగా రాష్ట్ర మొత్తం విచారణ జరిపి అర్హత కలిగిన రైతులకు రైతుభరోసా విడుదల చేసి ఆదుకోవాలి. భవిష్యత్తులో రైతు దరఖాస్తు ఆధారంగా పంటనమోదు సవరించుకునే అవకాశం కల్పించాలి. భరోసా తిరస్కరణకు ముందు రైతుకు ఎస్ఎంఎస్ నోటీసు ఇచ్చి చెప్పుకునే అవకాశం కల్పించాలి. బాధ్యులైన అధికారులపై చర్యలు తీసుకోవాలి. భవిష్యత్తులో ఇటువంటిది జరగకుండా చూడాలి వెంటనే విచారణ జరిపి రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న అమాయక రైతులకు వెంటనే అందరితోపాటు వీరికి కూడా పెట్టుబడి సహాయాన్ని అందించాలని రాజ్యాంగ పరిరక్షణ వేదిక డిమాండ్ చేస్తుంది.

# మంథని సింగిల్ విండో సీఈవో అశోక్ మృతికి సంతాపం

**-వాకర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో మౌనం పాటించి నివాళులు**



**చురకలు ప్రతినిధి,మంథని, జూలై 8 :** మంథని సింగిల్ విండో సీఈవో మామిడాల అశోక్ అకాల మరణానికి వాకర్స్ అసోసియేషన్ సభ్యులు తీవ్ర సంతాపం తెలిపారు.శుక్రవారం ఉదయం మంథని పట్టణంలోని ప్రభుత్వ కళాశాల మైదానంలోని వాకింగ్ ట్రాక్ వద్ద అసోసియేషన్ ఆధ్వర్యంలో సంతాపసభ నిర్వహించారు.ఈ సందర్భంగా అశోక్ ఆత్మకు శాంతి కలగాలని 2నిమిషాల పాటు మౌనం పాటించి సంతాపం ప్రకటించారు.ఈ సందర్భంగా వాకర్స్ అసోసియేషన్ అధ్యక్షుడు అంకరి కుమార్ మాట్లాడుతూ మామిడాల అశోక్ సామాన్య ప్రజలకు ఎల్లప్పుడూ అందుబాటులో ఉండే అధికారి. ఆయన సేవలు,మర్యాదపూర్వక ప్రవర్తన అందరికీ ఆదర్శం.ఆయన మరణం మంథని ప్రజలకు తీరని లోటు"అని అన్నారు.అనంతరం ఆయన కుటుంబానికి ప్రగాఢ సానుభూతి తెలియజేశారు.అశోక్ సేవలను గుర్తు చేసుకుంటూ,ఆయన కుటుంబానికి దేవుడు మనోధైర్యం ఇవ్వాలని సభ్యులు కోరారు.ఈ కార్యక్రమంలో వాకర్స్ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి నాంపల్లి రమేష్,కోశాధికారి తగరం రాజు,ఆర్గనైజింగ్ సెక్రెటరీ గంధం అంజిబాబు,ఉపాధ్యక్షులు వేల్పుల గట్టయ్య,గౌరవ సలహాదారులు రావికంటి మనోహర్,కొమురోజు శ్రీనివాస్,వాకర్స్ సభ్యులు రామ్మూర్తి, సిలివేరి రవీందర్, వీర శంకర్ గౌడ్, ఎల్క సత్తిరెడ్డి, ప్రభాకర్ రెడ్డి, వైకుంఠం, రవి గౌడ్, లక్ష్మీనారాయణ, మోహన్, దశరథం, కొమురోజు చంద్రమోహన్, ఎక్కేటి మల్లారెడ్డి, విజయ్ గౌడ్, సతీష్, బర్ల సంపత్, ఆకుల వేణు, రేపాల రమేష్, ఎరుకల పోశం, సమ్మయ్య, అనిల్, రావుల తిరుమల్, కొమురోజు వేణు, తాటి సమ్మయ్య గౌడ్ తో పాటు తదితరులు పాల్గొన్నారు.

# బాధితులకు సత్వర న్యాయం అందించాలి : ఎస్పీ




**చురకలు ప్రతినిది,నిర్మల్, జూలై, 08 :** భైంసా సబ్‌డివిజన్ ప్రజలకు పోలీసు సేవలు మరింత చేరువయ్యేలా జిల్లా ఎస్పీ.జానకి షర్మిల బుధవారం భైంసా ఎస్పీ క్యాంప్ కార్యాలయంలో గ్రీవెన్స్ డే నిర్వహించి ప్రజల నుంచి వినతులు స్వీకరించారు.ఈ సందర్భంగా భైంసా సబ్‌డివిజన్ పరిధిలోని వివిధ ప్రాంతాల నుంచి వచ్చిన బాధితుల ఫిర్యాదులను స్వయంగా పరిశీలించిన ఎస్పీ,సంబంధిత పోలీసు అధికారులతో వెంటనే ఫోన్‌లో మాట్లాడి ప్రతి ఫిర్యాదు పై చట్టబద్ధంగా, వేగవంతంగా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు.బాధితులకు సత్వర న్యాయం అందేలా ప్రతి కేసును ప్రాధాన్యతతో పరిష్కరించాలని సూచించారు. కుటుంబ వివాదాలకు సంబంధించిన పలు ఫిర్యాదులపై షీ టీం సిబ్బంది ఇరు వర్గాలకు కౌన్సిలింగ్ నిర్వహించారు. పరస్పర అవగాహనతో కొన్ని కుటుంబాలు తిరిగి కలిసేలా చేయడంలో షీ టీం కీలక పాత్ర పోషించింది. నిర్మల్ వరకు వెళ్లాల్సిన అవసరం లేకుండా భైంసాలోనే కౌన్సిలింగ్ నిర్వహించడంతో బాధితులు సంతృప్తి వ్యక్తం చేశారు. అనంతరం గత గ్రీవెన్స్ డేల్లో అందిన ఫిర్యాదుల పరిష్కార స్థితిపై జిల్లా ఎస్పీ సమీక్ష నిర్వహించారు. ఇంకా పెండింగ్‌లో ఉన్న ఫిర్యాదులను ఆలస్యం చేయకుండా పూర్తి చేసి బాధితులకు న్యాయం జరిగేలా చర్యలు తీసుకోవాలని సంబంధిత అధికారులను ఆదేశించారు.

# సమగ్ర ఓటర్ జాబితా సద్వినియోగం చేసుకోవాలి

**చురకలు ప్రతినిధి కమాన్ పూర్ జూలై 8 :** ఓటర్ జాబితా ప్రత్యేక సమగ్ర సవరణ(ఎస్ ఐ ఆర్) కార్యక్రమాన్ని మంథని నియోజకవర్గ ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని బహుజన సమాజ్ పార్టీ మంథని నియోజకవర్గ ఉపాధ్యక్షుడు ఏట సంపత్ పిలుపునిస్తున్నారు.భారత ఎన్నికల సంఘం ఆదేశాల మేరకు మన నియోజకవర్గంలో జరుగుతున్న ప్రత్యేక సమగ్ర సవరణ కార్యక్రమాన్ని నియోజకవర్గంలో ప్రజలందరూ ఉపయోగించుకోవాలని బహుజన్ సమాజ్ పార్టీ తరఫున విజ్ఞప్తి చేస్తున్నాము.ప్రజాస్వామ్యంలో ప్రతి ఓటరు భాగస్వామ్యం కావడం మన బాధ్యత. బాబాసాహెబ్ అంబేద్కర్ మన కోసం ఎంతో త్యాగం చేసి మనకు ఓటు హక్కు సాధించి పెట్టాడు. ప్రజాస్వామ్యంలో ఓటు ఒక వజ్రం ఆయుధం.దీని మీద అందరికీ అవగాహన ఉండాలి ప్రజలు ఓటు నమోదును నిర్లక్ష్యం చేయకూడదు. మరియు పార్టీ శ్రేణులకు పార్టీ బూత్ కమిటీలకు తెలియజేయమనగా మన పార్టీ నాయకులు, కార్యకర్తలకు బూత్ ఏజెంట్లకు (బి ఎల్ ఏ ) తక్షణమే రంగంలోకి దిగి,మన నియోజకవర్గంలో



ప్రతి గ్రామం, ప్రతి వార్డు మరియు ప్రతి ఇంటిని సందర్శించాలి. అర్హులైన యువతి యువకులకు ఓటు హక్కు కల్పించేలా ఫారాలను పూరించడంలో వారికి సహాయం చేయాలి. ఓటర్ జాబితాలో ఎలాంటి అక్రమాలు జరగకుండా బూత్ స్థాయి అధికారులతో (దీూా) తో సమన్వాయం చేసుకోవాలి.. ఓటు హక్కును నియోజకవర్గ ప్రజలందరూ వినియోగించుకోవాలని కోరుతున్నాము.

## ఎస్ఐఆర్ ఫారాల డిజిటలీకరణ వేగవంతం చేయాలి : కలెక్టర్



**చురకలు ప్రతినిధి,నిర్మల్,జూలై,08 :** ఎస్ఐఆర్ (స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్) ఫారముల డిజిటలీకరణ గడువులోగా పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ భవేశ్ మిశ్రా అధికారులను ఆదేశించారు. బుధవారం కలెక్టర్, నిర్మల్ పట్టణంలోని గాజులపేట్ లో జరుగుతున్న ఎస్ఐఆర్ ప్రక్రియను పరిశీలించారు. ఓటర్లు నింపి, తిరిగి ఇచ్చిన ఎస్ఐఆర్ ఫారముల డిజిటలికరణ వివరాలను అధికారులను అడిగి తెలుసుకున్నారు. బిఎల్ఓ లు డిజిటలీకరణ ప్రక్రియను నిర్ణిత గడువులోగా పకడ్బందీగా పూర్తి చేయాలన్నారు. ఇప్పటివరకు పూర్తిచేసిన డిజిటలైజేషన్ వివరాలను బిఎల్ఓ లను అడిగి తెలుసుకున్నారు. బిఎల్ఓ లు తప్పనిసరిగా క్షేత్రస్థాయిలో ఓటర్ల ఇంటికి వెళ్లి, నింపిన ఫారములను తిరిగి తీసుకోవాలని చెప్పారు.ఎస్ఐఆర్ ప్రక్రియను పారదర్శకంగా చేపట్టాలని సూచించారు.సూపర్వైజర్లు ప్రక్రియను ఎప్పటికప్పుడు పర్యవేక్షిస్తూ ఉండాలని తెలిపారు.స్థానికంగా నివాసం ఉన్న ఓటర్ల ఇంటికి వెళ్లి, వారు ఎస్ఐఆర్ ఫారములు నింపుతున్న తీరును పరిశీలించారు. స్థానికులతో మాట్లాడుతూ, ఎస్ఐఆర్ ప్రక్రియ పై ఏవైనా సందేహాలు ఉంటే, హెల్ప్ డెస్క్ లో అధికారుల సహాయం తీసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఆర్డీఓ దేవీదాస్, మున్సిపల్ కమిషనర్ రవి బాబు, తహసిల్దార్ రాజు, ఇతర అధికారులు, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

## సీసీ రోడ్ పనులు ప్రారంభం



**చురకలు ప్రతినిధి కమాన్ పూర్ జులై 8 :** మంథని మండలం కన్నాల గ్రామపంచాయతీ పరిధిలోని వేంపాడు గ్రామంలో ఎన్ఆర్ఈజీఎస్ కింద మంజూరైన ఐదు లక్షల రూపాయల సిమెంటు రోడ్లను కన్నాల గ్రామ సర్పంచి గుడిసె గట్టయ్య యాదవ్ ప్రారంభించారు.ఈ సందర్భంగా గ్రామ సర్పంచి మాట్లాడుతూ గౌరవ ఐటి శాఖ మంత్రివర్యులు దుద్దిల్ల శ్రీధర్ బాబు నిధులు మంజూరు చేసినందుకు ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేయడం జరిగింది. గ్రామపంచాయతీ పరిధిలో మట్టి రోడ్లు లేకుండా సిమెంట్ రోడ్లు వేసేందుకు కృషి చేస్తామని తెలిపారు.ఈ కార్యక్రమంలో గ్రామ ఉపసర్పంచ్ గాదే దివ్య సంజీవరెడ్డి వార్డు సభ్యులుతోట శ్రావణ్ చంద్రు పద్మ రామగిరి సంపత్ కావటి రజిత వంగల కీర్తన సుధాకర్ గ్రామకార్యదర్శి కేశెట్టి మధుకర్ మార్కెట్ కమిటీ చైర్మన్ కుడుదల వెంకన్న మండల పార్టీ అధ్యక్షులు ఐలి ప్రసాద్ ఎస్సీ సెల్ డివిజన్ అధ్యక్షులు మంథని సత్యం కాంగ్రెస్ నాయకులు బండారి ప్రసాద్ ఐలి శ్రీనివాస్ గ్రామస్తులు పాల్గొన్నారు.

# వెలిచాలలో ఘనంగా “పోలీస్ - మీ కోసం” కార్యక్రమం

**-40 సీసీటీవీ కెమెరాలను ప్రారంభించిన కరీంనగర్ పోలీసు కమీషనర్**
**-కమిషనరేట్ పరిధిలో మరో 700 కెమెరాల ఏర్పాటు లక్ష్యం - సీపీ గౌష్ ఆలం**



**చురకలు క్రైమ్ ప్రతినిధి, కరీంనగర్, జూలై 08 :** కరీంనగర్ పోలీస్ కమిషనరేట్ పరిధిలోని వెలిచాల గ్రామం,రామడుగు మండలంలో బుధవారం“పోలీస్ మీ కోసం” అవగాహన కార్యక్రమాన్ని అత్యంత వైభవంగా నిర్వహించారు.ఈ సందర్భంగా గ్రామంలో కొత్తగా ఏర్పాటు చేసిన 40 సీసీటీవీ కెమెరాలను పోలీసు ఉన్నతాధికారులు రిబ్బన్‌కట్ చేసి ఘనంగా ప్రారంభించారు.ఈ సదస్సుకు గ్రామ ప్రజలు,యువకులు,మహిళలు దాదాపు 500మందికి పైగా భారీ సంఖ్యలో హాజరయ్యారు.ఈ సందర్భంగా పోలీస్ కమీషనర్ మాట్లాడుతూ, శాంతిభద్రతల పరిరక్షణలో,నేరాల నియంత్రణలో సాంకేతిక పరిజ్ఞానం, ముఖ్యంగా సీసీటీవీ కెమెరాల ప్రాధాన్యతను వివరించారు.

**వాటిలో ముఖ్యంశాలు:**

**సాంకేతికతతో నిఘా - సీసీటీవీల ఏర్పాటు:**

వెలిచాలగ్రామంలో పాత కెమెరాల స్థానంలో నలభై అధునాతన సాంకేతికతతో కూడిన కొత్త సీసీటీవీ కెమెరాలను అమర్చడం జరిగిందని తెలిపారు. ప్రతి గ్రామం, పట్టణం, మరియు కరీంనగర్ కమిషనరేట్ పరిధిలోని ప్రతి మూల సీసీటీవీ నిఘా నీడలోకి తీసుకురావడమే పోలీసుల ముఖ్య ఉద్దేశమని స్పష్టం చేశారు. రాబోయే రోజుల్లో కమిషనరేట్ పరిధిలో లోపాలను అధిగమిస్తూ మరో 700 కొత్త కెమెరాలను అమర్చడమే లక్ష్యంగా పెట్టుకున్నట్లు ప్రకటించారు.

**సైబర్ నేరాలు,గేమ్స్‌పై అవగాహన:**

ప్రస్తుతం సమాజంలో పెరుగుతున్న సైబర్ నేరాలపట్ల,వాటి వల్ల జరిగే నష్టాల పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని కోరారు.ముఖ్యంగా చిన్న పిల్లలు,యువత ఆన్‌లైన్ గేమింగ్ బారిన పడి ఆత్మహత్యలకు పాల్పడటం లేదా డబ్బులు నష్టపోవడం వంటి ఘటనలు కరీంనగర్ జిల్లాలో కూడా వెలుగు చూస్తున్నాయని,ఈ విషయంలో తల్లిదండ్రులు తమ పిల్లల ప్రవర్తనపై నిరంతరం నిఘా ఉంచాలని ప్రత్యేకంగా అవగాహన కల్పించారు.మత్తు పదార్థాల నిర్మూలన: యువత భవిష్యత్తును నాశనం చేస్తున్న డ్రగ్స్,ఇతర మత్తు పదార్థాల అలవాట్లకు దూరంగా ఉండాలని, గ్రామీణ ప్రాంతాల్లో వీటి సరఫరా లేదా వాడకంపై సమాచారం ఉంటే వెంటనే స్థానిక పోలీసులకు లేదా డయల్ 100 ద్వారా పోలీసులకు తెలియజేయాలని పిలుపునిచ్చారు.

**రోడ్డు భద్రత - రహదారి నిబంధనలు:**

రోడ్డు ప్రమాదాల నివారణకు ప్రతి ఒక్కరూ ట్రాఫిక్ నిబంధనలను పాటించాలని కోరారు. వాహనదారులు, ప్రయాణికులు మరియు బాటసారుల భద్రత కోసం తీసుకుంటున్న చర్యలను మరియు ప్రమాదాల నివారణకు తీసుకోవాల్సిన జాగ్రత్తలను ఈ సదస్సు ద్వారా వివరించారు.రహవీర్ పథకం ద్వారా రోడ్డు ప్రమాద బాధితులను సకాలంలో ఆసుపత్రికి చేర్చి వారి ప్రాణాలు కాపాడితే ప్రభుత్వం అందించే 25 వేల రూపాయల పథకాన్ని గూర్చి అవగాహనా కలిపించారు.ఈ అవగాహన కార్యక్రమం, సీసీటీవీల ఏర్పాటుకు సహకరించిన, స్థానిక సర్పంచ్ వీర్ల నర్సింగ రావు, గ్రామ ప్రజాప్రతినిధులకు, అలాగే గ్రామ ప్రజలందరికీ పోలీస్ శాఖ తరపున ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు.ఈ కార్యక్రమంలో రూరల్ ఏసీపీ విజయకుమార్, చొప్పదండి సర్కిల్ ఇన్స్పెక్టర్ ప్రదీప్ కుమార్, యాంటీ నార్కోటిక్ యూనిట్ ఇన్స్పెక్టర్ రఫీక్, రామడుగు ఎస్సై రాజు మరియు స్థానిక సర్పంచ్ వీర్ల నర్సింగ రావు స్థానిక పోలీస్ సిబ్బంది, మరియు గ్రామ పెద్దలు తదితరులు పాల్గొన్నారు.




# వైఎస్సార్ చేసిన సేవలు చిరస్మరణీయం

**-ప్రభుత్వ విప్, పెద్దపల్లి శాసనసభ్యులు చింతకుంట విజయరమణ రావు**



**చురకలు ప్రతినిధి కమాన్ పూర్ జూలై 8 :** పెద్దపల్లి జిల్లా కేంద్రంలోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయ ఆవరణలోని గాంధీవిగ్రహం వద్ద మరియు సుల్తానాబాద్ మున్సిపల్ మొదటి వార్డు సుగ్లాంపల్లిలో దివంగత నేత, ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ మాజీ ముఖ్యమంత్రి వై.ఎస్.రాజశేఖర్ రెడ్డి జయంతి కార్యక్రమాల్లో పాల్గొని ఆయన చిత్రపటానికి పూలమాల ప్రభుత్వ విప్ పెద్దపల్లి శాసనసభ్యులు చింతకుంట విజయరమణరావు ఘనంగా నివాళులు అర్పించారు.ఈ సందర్భంగా ప్రభుత్వ విప్ విజయరమణరావు మాట్లాడుతూ.. ఆరోగ్యశ్రీ,108 అంబులెన్స్ సేవలు,ఫీజు రీయింబర్స్‌మెంట్,ఇందిరమ్మ ఇళ్లు, రాజీవ్ గాంధీ అంతర్జాతీయ విమానాశ్రయం,పీవీఎన్ఆర్ ఎక్స్‌ప్రెస్‌వే, ఔటర్ రింగు రోడ్డు,రాజీవ్ రహదారి, ఇంకా మరెన్నో సంక్షేమ పథకాలు అమల్లోకి తీసుకొచ్చి వై.ఎస్ రాజశేఖర్ రెడ్డి చిరస్థాయిలో నిలిచిపోయారని ఇవి కేవలం పథకాలు, అభివృద్ధి పనులు మాత్రమే కాదని డాక్టర్ వై.ఎస్. రాజశేఖర్ రెడ్డి దూరదృష్టికి, ప్రజా సంక్షేమ పాలనకు చిరస్మరణీయ చిహ్నాలని అన్నారు.ఆయన జయంతి సందర్భంగా ఆ మహానేతకు నా ఘన నివాళులు తెలుపుతూ ఆయన ఆశయాలు, ప్రజాసేవా స్ఫూర్తి నిరంతరం స్ఫూర్తినిస్తూనే ఉంటాయని తెలిపారు.ఈ కార్యక్రమంలో జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్, మున్సిపల్ చైర్మన్లు మరియు కౌన్సిలర్లు, పట్టణ పార్టీ అధ్యక్షులు మరియు కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు, యూత్ కాంగ్రెస్ నాయకులు, మహిళలు తదితరులు పాల్గొన్నారు.

# ప్రీ-ప్రైమరీ తరగతులను ప్రారంభించిన సర్పంచ్





**చురకలు ప్రతినిధి ఎల్లా రెడ్డిపేట జూలై 08 :** ఎల్లారెడ్డిపేట మండలం బండ లింగంపల్లి పాఠశాలలో తేదీ 08-07-2026 (బుధవారం) నాడు ఎంపీపీఎస్, ప్రీ-ప్రైమరీ తరగతులను గ్రామ సర్పంచ్ బాలరాజ్ నర్సాగౌడ్ చేతుల మీదుగా ప్రారంభించారు.ఈ కార్యక్రమంలో మండల విద్యాధికారి జి. కృష్ణ హరి, హెచ్ఎం కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయులు టి. మనోహర చారి, పాఠశాల ప్రధానోపాధ్యాయులు బి. రాజు, గ్రామ కార్యదర్శి శివకాంత్, ఉప సర్పంచ్ బొడ్డు రాజు పాలకవర్గ సభ్యులు, ఉపాధ్యాయ బృందం, విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు. ఇది ఎప్పటిదిరా ప్రీ-ప్రైమరీ విద్యార్థులకు నాణ్యమైన విద్యను అందించాలనే లక్ష్యంతో తరగతులను ప్రారంభించినట్లు నిర్వాహకులు తెలిపారు. కార్యక్రమం అనంతరం చిన్నారులకు శుభాకాంక్షలు తెలియజేస్తూ, వారి ఉజ్వల భవిష్యత్తు కోసం అందరూ కృషి చేయాలని అతిథులు ఆకాంక్షించారు.

# కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు సూడిది రాజేందర్‌కు సన్మానం



**చురకలు ప్రతినిధి ఎల్లారెడ్డి పేట జూలై 08 :** ఎల్లారెడ్డిపేట మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు సూడిది రాజేందర్‌ను మాజీ అధ్యక్షులు సది లక్ష్మారెడ్డి లను కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు మొగుళ్ళ మధుయాదవ్ బుధవారం శాలువా కప్పిసన్మానించారు.ఈ కార్యక్రమంలోమండల సర్పంచ్ల ఫోరం అధ్యక్షులు దొమ్మాటి నరసయ్య సిరిపురం మహేందర్ మార్కెట్ కమిటీ చైర్మన్ సమెరా బేగం గౌస్ బై వైస్ చైర్మన్ గుండాడి రామ్ రెడ్డి బండారి బాల్రెడ్డి గుర్రాల రాజిరెడ్డి సర్పంచ్‌లు బాపురెడ్డి నెత్తేట్ల లక్ష్మయ్య దేవానందం వెంకట్ రెడ్డి గుండారం తిరుపతి లచ్చిరెడ్డి శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

# జర్నలిస్టుల పిల్లలకు ప్రైవేట్ పాఠశాల ఫీజుల్లో 50% రాయితీ

**-ఉత్తర్వులు జారీ చేసిన విద్యాశాఖాధికారి**

**చురకలు ప్రతినిధి,నిర్మల్, జూలై,08 :** నిర్మల్ జిల్లాలో విధులు నిర్వహిస్తున్న జర్నలిస్టులు కుటుంబాలకు ఊరటనిచ్చే నిర్ణయం వెలువడింది. జిల్లాలోని గుర్తింపు పొందిన ప్రైవేటు పాఠశాలలో జర్నలిస్టుల పిల్లలకు పాఠశాల ఫీజుల్లో 50% రాయితీ కల్పించాలని జిల్లా విద్యాశాఖ అధికారి దర్శనం.భోజన్న ఇతరులు జారీ చేశారు. జిల్లాలోని ముద్రిత దృశ్య మాధ్యమాల్లో పనిచేస్తున్న జర్నలిస్టులు తమ పిల్లల విద్య కోసం అధిక పేజీలు చెల్లించాల్సి వస్తుందని కోరుకుంటూ ఫీజుల్లో రాయితీ కల్పించాలని గతంలో జిల్లా కలెక్టర్ జిల్లా విద్యాశాఖ అధికారికి వినతిపత్రం సమర్పించారు దీనిపై అధికారులు సానుకూలంగా స్పందించి సమస్యలు పరిశీలించిన అనంతరం ఈ నిర్ణయం తీసుకున్నారని తెలిపారు. ఈ సందర్భంగా సానుకూల నిర్ణయం తీసుకున్న జిల్లా కలెక్టర్ జిల్లా విద్యాశాఖ అధికారి దర్శనం.భోజన్నకు జిల్లాలోని మీడియా ప్రతినిధులు కృతజ్ఞతలు తెలిపారు.

# ఫోక్సో కేసులో నిందితుడికి 20 ఏళ్ల జైలు శిక్ష





**చురకలు ప్రతినిధి,నిర్మల్, జూలై, 08 :** 2022 సంవత్సరంలో కుబీర్ మండలం నిగ్వ గ్రామానికి చెందిన బనెల్లి విఠల్ అనే వ్యక్తి, అదే గ్రామానికి చెందిన 09 ఏళ్ల బాలికకి చాక్లెట్ల ఆశ చూపి, ఆ బాలిక తో అసభ్యకరంగా ప్రవర్తించి అత్యాచారానికి పాల్పడ్డాడు. ఈ ఘోర ఘటనపై కుబీర్ పోలీస్ స్టేషన్ లో కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు. కేసు విచారణ సందర్భంగా సంబంధిత సాక్ష్యాలు, ఆధారాలను పరిశీలించిన తరువాత, ఈరోజు నిర్మల్ ప్రధాన జిల్లా మరియు సెషన్స్ న్యాయస్థానం -- ఫోక్సో ప్రత్యేక న్యాయస్థానంలో న్యాయమూర్తి శ్రీమతి శ్రీవాణి నిందితుడికి 20 సంవత్సరాల జైలు శిక్ష విధించడంతో పాటు రూ.10,000/- జరిమానా విధించారు. ఈ సందర్భంగా ఎస్పీ.జానకి షర్మిల మాట్లాడుతూ సమాజంలో నేరం చేసిన వారు ఎవరూ కూడా శిక్ష నుండి తప్పించుకోలేరని ఎస్పీ తెలిపారు.. నిర్మల్ పోలీసులు మరియు ప్రాసిక్యూషన్ వారు వ్యూహంతో న్యాయ విచారణ మరియు న్యాయ నిరూపణ జరిపి ఖచ్చితంగా శిక్షలు పడేలా చేస్తారని సూచించారు. పోలీసు శాఖ ప్రజల భద్రతకు కట్టుబడి, నేరస్తులపై కఠిన చర్యలు తీసుకుంటూ, న్యాయస్థానాల ద్వారా శిక్షలు పడటానికి తగిన సాక్షులను న్యాయస్థానాలలో ప్రవేశపెట్టటానికి నిర్మల్ పోలీసులు కృషి చేస్తున్నారు.. నిందితుడి శిక్ష పడడంలో కృషిచేసిన పబ్లిక్ ప్రాసిక్యూటర్ సుదర్శన్ రెడ్డి, విచారణ అధికారులు సాయి కిరణ్, ఎస్ఐ షరీఫ్, కోర్టు డ్యూటీ ఆఫీసర్ అయిన శ్రీనివాస్, లైజెనింగ్ ఆఫీసర్స్ అయిన రమేష్ ఎస్ఐ,ప్రభాకర్ లను ఎస్పీ ప్రత్యేకంగా అభినందించారు.

ఆత్మహత్యకోసం బావిలోదూకి,

# ప్రాణాలతో బయటపడ్డ వ్యక్తి సంఘటన

**-ప్రాణాలతో బయటపడ్డ వ్యక్తి సంఘటన**



**చురకులు, విలేఖరి, వెల్గటూర్, జులై 8 :** జీవితంపై విరక్తిచెందిన ఓ వ్యక్తి ఆత్మహత్య చేసుకునేందుకు నిర్ణయించుకొని చావుఖర్చులకు డబ్బులు సమకూర్చుకొని ఇంటిలో పెట్టి మంగళవారం రాత్రి ఇంటి చేదబావిలో దూకి బతుకుమీద ఆశతో మనసు మార్చుకొని బావిలో నుండి నన్ను కాపాడమని కేకలు వేయడంతో ఆయన తల్లి గమనించి గ్రామ సర్పంచ్ వార్డ్ మెంబర్ కు సమాచారం అందించగా తెల్లవారు జామున బావిలోనుండి ఆయనను తీసి ప్రాణాలు కాపాడిన సంఘటన వెల్గటూర్ మండలకేంద్రంలో చోటు చేసుకుంది. వివరాల్లోకి వెళితే జగిత్యాల జిల్లా వెల్గటూర్ మండల కేంద్రానికి చెందిన వొజ్జెల సంతోష్ అనే వ్యక్తి గత కొన్ని రోజులుగా భార్యకు దూరంగా ఉంటూ హమాలి పని చేసుకుంటూ జీవిస్తున్నాడు. దీనితోపాటు అనారోగ్య పాలైన ఆయన జీవితంపై విరక్తి చెంది మంగళ వారం రాత్రి ఇంటి చేద బావిలో దూకిఆత్మహత్య చేసు కొనుటకు నిర్ణయించుకొని చావు ఖర్చులకు సంబందించి 20 వేలు ఇంట్లోపెట్టి చేద బావిలోదూకాడు. అంతలోనే మనసు మార్చుకొని బావిలోని పైపు పట్టుకొని రక్షించాలని కేకలు వేయగా ఆయన తల్లి గమనించి ఇరుగు పొరుగు వారికి సమాచారం ఇవ్వడంతో గ్రామ సర్పంచ్ భర్త బండమీది గోపి, వార్డ్ మెంబర్ నక్క సురేష్ లు వచ్చి తెల్లవారు జామున బావిలో దూకి ఆత్మహత్యకు యత్నించిన సంతోష్ ను బావిలో నుండి పైకి తీసి రక్షించా రు. బావి లోదూకడం వల్ల కొన్ని గాయాలు మాత్రమే కావడంతో ప్రాణాలతో బయట పడ్డాడు. అసలు ట్విస్ట్ ఏమంటే ఆత్మహత్యకు పాల్పడే ముందు చావు ఖర్చుల కోసం డబ్బులు సమకూర్చుకొని ఇంట్లో వ్యక్తులకు కనపడే విదంగా ఉంచడం గమనార్హం. మొత్తానికి ఆత్మహత్య చేసుకొనుటకు నిర్ణయించుకొని బావిలో దూకి చివరినిమిషంలో మనసు మార్చుకొని పైపును పట్టుకొని రక్షించాలని కేకలువేస్తు రాత్రంతా బావిలోనరకయాతన అనుభవించి చివరికి ప్రాణాలు దక్కించు కున్న సంఘటన గ్రామంలో చర్చనీయాం శంగా మారింది.

# ప్రతి ఇంటికి వెళ్ళి ఓటర్లను కలువాలి

**-ఈనెల 24 లోపు ప్రతి ఓటరు మ్యాపింగ్ పత్రం బిఎల్వోకు అందజేయాలి**

**-కార్యకర్తలకు బిఎల్ ఏ 2 లకు దిశా నిర్దేశం**



**చురకలు ప్రతినిధి ఎల్లారెడ్డిపేట జూలై 08 :** ప్రతిఇంటికి వెళ్ళి ఓటర్లను కలువాలని ఈనెల 24 లోపు ప్రతిఓటరు మ్యాపింగ్ పత్రం బిఎల్వో కు అందజేయాలని భారతీయ జనతా పార్టీ కార్యకర్తలకు బిఎల్ఏ 2లకు బిజెపి జిల్లా అధ్యక్షులు రెడ్డబోయిన గోపి జిల్లా ప్రధాన కార్యదర్శి పొన్నాల తిరుపతిరెడ్డిలు బుధవారం దిశా నిర్దేశం చేశారు. బిజెపి ఎల్లారెడ్డిపేట మండల శాఖ ఆధ్వర్యంలో ఎస్ ఐ ఆర్ బి ఎల్ ఏ -2ముఖ్య సమావేశం నిర్వహించడం జరిగింది ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షులు రెడ్డబోయిన గోపి జిల్లా ప్రధాన కార్యదర్శి పొన్నాల తిరుపతిరెడ్డి లు మాట్లాడుతూ ప్రతి గ్రామంలో ప్రతి బూత్ లో బి ఎల్ ఓ తో బి ఎల్ ఎ 2 కలిసి పని చేస్తూ ప్రతి ఒక్క ఓటర్లు కలుస్తూ ఓటింగ్ ఎన్రోల్ చేసుకోవాలని మ్యాపింగ్ చేసుకోవాలని గ్రామంలో ప్రతి ఇంటికి పోయి ఓటర్లు కలవాలని ఈనెల 24 లోపు ప్రతి ఓటరు మ్యాపింగ్ పత్రం బి ఎల్ ఓ అందజేయాలని కార్యకర్తలకు బి ఎల్ ఎ 2 లకు దిశా నిర్దేశించేయడం జరిగింది ఈ కార్యక్రమంలో మండల ప్రధాన కార్యదర్శి గణేష్ జిల్లా దళిత మోర్చా అధ్యక్షులు యాదగిరి జిల్లా గిరిజన మోర్చా అధ్యక్షులు కిరణ్ నాయక్ ఐటీ సెల్ జిల్లా అధ్యక్షుడు ప్రకాష్ మండల ఉపాధ్యక్షులు బాలగౌడ్ మహేష్ సీనియర్ నాయకులు సంజీవరెడ్డి శ్రీనివాస్ రెడ్డి శ్రీశైలం కార్యకర్తలు నాయకులు పాల్గొన్నారు.

# తెలంగాణ రాష్ట్రంలో మళ్లీ రానున్నది కాంగ్రెస్ ప్రభుత్వమే

**-మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు సూడిది రాజేందర్ సర్పంచ్ల ఫోరం అధ్యక్షులు దొమ్మాటి నరసయ్య**



**చురకలు ప్రతినిధి ఎల్లారెడ్డిపేట జూలై 08 :** తెలంగాణ రాష్ట్రంలో మళ్లీ రానున్నది కాంగ్రెస్ ప్రభుత్వమేనని మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు సూడిది రాజేందర్ ఏఎంసీ చైర్మన్ షేక్ సభేరా బేగం సర్పంచ్లఫోరం మండల అధ్యక్షులు దొమ్మాటి నరసయ్య,జిల్లా కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షులు షేక్ గౌస్ భాయి జిల్లా మైనార్టీ సెల్ అధ్యక్షులు సాహెబ్ కిసాన్ సెల్ జిల్లా ఉపాధ్యక్షులు మర్రి శ్రీనివాస్ రెడ్డిలు అన్నారు.రైతు భరోసా రైతుల ఖాతాలో జమ చేసిన శుభ సందర్భంగా ఎల్లారెడ్డిపేట మండల కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చిత్రపటానికి ఎల్లారెడ్డిపేట మండల కేంద్రంలోని పాత బస్టాండ్లో కాంగ్రెస్ పార్టీ శ్రేణులు పాలాభిషేకం చేశారు, ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ముఖ్యమంత్రి రేవంత్ ఎంతోమంది అవాకులు చవాకులు తేల్చుతున్న గాని ఎక్కడ కూడా తగ్గకుండా ఆర్థికంగా లోటు ఉన్నప్పటికీ రుణమాఫీ రైతు భరోసా రైతులకు ఇవ్వడం జరిగిందన్నారు.సీఎం రేవంత్ రెడ్డికి ఎన్ని రకాల కృతజ్ఞతలు తెలిపిన తక్కువేనని వారున్నారు.రావాలి కేసీఆర్ సార్ రావాలని కొందరు అంటున్నారు కెసిఆర్ సారు ఎందుకు రావాలని అని వారు అడిగారు.తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సన్న బియ్యం ఇస్తున్నందుకు కేసిఆర్ సార్ మళ్లీ రావాలనా రుణమాఫీ రైతు భరోసా ఇస్తున్నందుకు కేసీఆర్ సార్ రావాలనా అని వారు ప్రశ్నించారు.ఏంసి డైరెక్టర్ గంట లక్ష్మక్క ఇప్పుడే చెప్పింది.మహిళా సోదరీమణులకు కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన నాటినుండి నేటి వరకు పావులవడ్డీ రుణాలు ఇవ్వడం జరిగిందని వారు గుర్తు చేశారు. రాష్ట్రంలో మహిళలకు బస్సులు పెట్రోల్ బంకులు సూపర్ మార్కెట్లు ఎరువుల దుకాణాలు ఇవ్వడం జరిగిందని మహిళలను కోటీశ్వరులను చేయడమే ధ్యేయంగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పనిచేస్తున్నారన్నారు.రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు రైతు భరోసా విషయంలో రైతులకు ఎరువులు ఇవ్వడంలో ఆయన పాత్ర అభినందనీయమన్నారు.ఎల్లారెడ్డిపేట మండలానికి 11 గోదాములు మంజూరు చేశారని ఒక్కొక్క గోదాముకు 30లక్షలరూపాయలు 11 గోదాములకు మూడు కోట్ల 30లక్షలు మంజూరు చేసినందుకు వారు వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావుకు ప్రభుత్వవిప్ వేములవాడ శాసనసభ్యులు ఆది శ్రీనివాస్కు సిరిసిల్ల శాసనసభ నియోజకవర్గ ఇన్చార్జి కేకే మహేందర్ రెడ్డి కి వారు కృతజ్ఞతలు తెలిపారు, రానున్నది మళ్లీ కాంగ్రెస్ ప్రభుత్వమేనని బిఆర్ఎస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చేది లేదన్నారు.బియర్స్ పార్టీ నాయకులు రాష్ట్రంలో అధికారంలోకి వస్తామని ఎంతో ఆశతో ఉన్నారు ఎక్కడ కూడా ఆశలు లేవని కేవలం సిరిసిల్ల నియోజకవర్గంలో ఆశ ఉందని రాష్ట్రంలో బిఆర్ఎస్ పార్టీ పూర్తిగా తుడిచిపెట్టుకుపోయింది అన్నారు, సీఎం రేవంత్ రెడ్డి నాయకత్వంలో పార్టీలకతీతంగా ఇందిరమ్మ ఇల్లు సన్న బియ్యం రేషన్ కార్డులు అందజేయడం జరుగుతుందని వారు గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు ముష్కం దత్తాద్రి గౌడ్ బండారి బాల్రెడ్డి దుంపెన జనార్ధన్ వివిధ గ్రామాల సర్పంచులు నాయకులు పాల్గొన్నారు.

## బీజేపీ ఆధ్వర్యంలో ఎస్ఐఆర్ పత్రాల నమోదు ప్రక్రియ



**చురకలు విలేకరి,మెట్పల్లి, జూలై 8 :** మెట్పల్లి పట్టణంలోని 26వార్డుల బూత్ స్థాయిలో సార్ పత్రాల నమోదు ప్రక్రియను బీజేపీ పట్టణశాఖ ఆధ్వర్యం లో బుధవారం ప్రారంభించారు. పట్టణ అధ్యక్షుడు ధోనీకేల నవీన్ నేతృత్వంలో పార్టీ కార్యకర్తలు,బీఎల్ఏ ఏజెంట్లు, ఐటీ లీగల్ సెల్ ప్రతినిధులు ఈ కార్యక్రమంలో పాల్గొంటున్నారు. అవగాహన లేని ఓటర్లు,వృద్ధులు, వికలాంగులకు ఓటర్ ఐడీ ప్రూఫ్లతో ఎస్సార్ పత్రాలను నమోదు చేస్తూ అవగాహన కల్పిస్తున్నారు.ఈ సందర్భంగా నవీన్ మాట్లాడుతూ.. ఓటర్ల జాబితా నుంచి దొంగ ఓట్లు, చనిపోయిన వారి ఓట్లు, విదేశీయుల ఓట్లను తొలగించే ప్రక్రియలో పార్టీ కార్యకర్తలు సైనికుల్లా పనిచేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో బీజేపీ పట్టణ ప్రధాన కార్యదర్శులు జుంగుల అనిల్ గౌడ్, కలికోట శ్రీకాంత్, బత్తుల జగదీశ్వర్, ఉపాధ్యక్షులు కొయ్యల లక్ష్మణ్, వివిధ మోర్చాల అధ్యక్షులు, ఐటీ సెల్ కన్వీనర్, పార్టీ కార్యవర్గ సభ్యులు పాల్గొన్నారు.

## టీఆర్ రిజిస్ట్రేషన్ లేకుండా వాహనాల విక్రయం

**- షోరూం నిర్వాహకులకు నోటీసులు**



**చురకలు విలేకరి,జగిత్యాల, జూలై 8 :** జిల్లాలోని పలు ద్విచక్ర వాహనాల షోరూంలపై రవాణాశాఖ అధికారులు ఆకస్మిక తనిఖీలు నిర్వహించారు. జిల్లా రవాణాశాఖ అధికారి సంధాని అహ్మద్ ఆధ్వర్యంలో మోటార్ వెహికల్ ఇన్స్పెక్టర్లు సి.హెచ్. రామారావు, ఎం. సాయి చరణ్ తమ సిబ్బందితో కలిసి షోరూంలను తనిఖీ చేశారు. తనిఖీల్లో కొన్ని షోరూంలు తాత్కాలిక (టీఆర్) రిజిస్ట్రేషన్ లేకుండానే ద్విచక్ర వాహనాలను విక్రయిస్తున్నట్లు అధికారులు గుర్తించారు. నిబంధనలను ఉల్లంఘించిన షోరూంల యాజమాన్యాలకు వెంటనే నోటీసులు జారీ చేశారు.రాష్ట్ర రవాణాశాఖ కమిషనర్ ఆదేశాల మేరకు ఈ ప్రత్యేక తనిఖీలు నిర్వహించినట్లు అధికారులు తెలిపారు. వాహనాల విక్రయంలో నిబంధనలు తప్పనిసరిగా పాటించాలని, ఉల్లంఘనలు కొనసాగితే కఠిన చర్యలు తీసుకుంటామన్నారు.

## మడేలయ్య స్వామికి ప్రత్యేక పూజలు



**చురకలు ప్రతినిధి కమాన్పూర్ జూలై 8 :** రామగిరి మండలం కల్వచర్ల గ్రామంలోని రజక సంఘం ఆధ్వర్యంలో మడేలయ్య ప్రత్యేక పూజలు భక్తిశ్రద్ధల తో నిర్వహించారు.ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ రేండ్ల శారదకుమారస్వామి పాల్గొని కొబ్బరికాయ కొట్టి మడేలయ్య స్వామిని దర్శించుకుని గ్రామ ప్రజలకు సుఖశాంతులు,ఆయురారోగ్యాలు, సమృద్ధిగా వర్షాలు కురిసి పంటలు బాగా పండాలని ప్రార్థించారు.ఈ సందర్భంగా రజక సంఘం నాయకులు, సభ్యులు, గ్రామ పెద్దలు, భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొని పూజా కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

# హుజురాబాద్‌లో రిజిస్ట్రేషన్ల జోరు

**-గత ఏడాది జనవరి నుండి జూన్ వరకు రూ.10 కోట్లు దాటిన ఆదాయం**

**-ఈ ఏడాది జనవరి నుండి జూన్ వరకు రూ.11 కోట్లు**






**(కోరెం సుధాకర్ రెడ్డి చురకలు ప్రతినిధి హుజురాబాద్)**

హుజురాబాద్ డివిజన్లో రిజిస్ట్రేషన్ల జోరు కొనసాగుతోంది. హుజురాబాద్ సబ్ రిజిస్ట్రారు కార్యాలయం పరిధిలో గత ఏడాది 2025లో జనవరి నుండి జూన్ వరకు రిజిస్ట్రేషన్‌లపై రూ.10,33,28,393/-ఆదాయం ప్రభుత్వానికి రాగా..ఈ ఏడాది అంటే 2026 జనవరి నుండి జూన్ వరకు రూ.11,07,48,351/-ఆదాయం సమకూరింది.ఇది కేవలం వ్యవసాయే తర భూములది మాత్రమే.ఇందులో ఆరు నెలలకు కేవలం గృహ,వ్యాపార సంబంధ భూముల,స్థిరాస్తుల రిజిస్ట్రేషన్లకు మాత్రమే రూ.11 కోట్లకు పైగా హుజురాబాద్ సబ్ రిజిస్ట్రారు కార్యాలయం నుండే లభించింది. దీన్నిబట్టి ఏడాదికి 22 కోట్లకు పైగా ఆదాయం ప్రభుత్వానికి కేవలం హుజురాబాద్ సబ్ రిజిస్ట్రారు కార్యాలయం నుండి అందుతున్నట్టు తెలుస్తోంది. ఇదిలా ఉంటే మరోవైపు రియల్ ఎస్టేట్ పడిపోయిందని ప్రచారం జరుగుతున్నప్పటికీ.. గత ఏడాదితో పోలిస్తే కొంత మెరుగైన ఆదాయం రిజిస్ట్రేషన్ల శాఖకు లభించడం గమనార్హం.ఈ ఏడాది ఏప్రిల్ నుండి ప్రభుత్వం భూముల విలువలను కూడా పెంచింది.తద్వారా రిజిస్ట్రేషన్ చార్జీలు కూడా పెరిగాయి.అయినప్పటికీ లావాదేవీలు ఆశించిన స్థాయిలోనే కొనసాగుతున్నాయి.హుజురాబాద్ టౌన్ లో జమ్మికుంటటౌన్‌లో రియల్ లావాదేవీలు తగ్గినప్పటికీ..వ్యవసాయ భూములను నాలా కన్వర్షన్ చేయడం, రియల్ ఎస్టేట్ వెంచర్లలో భూములను విక్రయించడం, కొత్తగా ఏర్పడిన వరంగల్ కరీంనగర్ హైవే రోడ్డు పక్కన రూముల ధరలు పెరగడం కూడా ప్రభుత్వ ఆదాయం పెరిగేందుకు కారణం అవుతోంది. అమెరికాలో ఉద్యోగాలు చేస్తున్న వారు గతంలో పెద్ద ఎత్తున ఇక్కడికి డబ్బులు పంపేవారు. తద్వారా రియల్ వ్యాపారం మూడు పువ్వులు ఆరుకాయలుగా సాగేది. కానీ ఇటీవల కాలంలో అమెరికా అధ్యక్షుడు ట్రంప్ నిర్ణయాల కారణంగా ఇక్కడి నుండి విద్యార్థులు అక్కడికి చదువు కోవడానికి వెళ్లడం తగ్గింది.అలాగే అక్కడ కూడా ఉద్యోగాల కొరత ఏర్పడింది.దీంతో గతంలో వలె అక్కడ నివసిస్తున్న వారు ఇక్కడికి డబ్బులు పంపడం లేదు.ఈ ప్రభావం కొంత రియల్ ఎస్టేట్ పై పడిందనే చెప్పాలి. అలాగే హైదరాబాదులో ఐటీ ఉద్యోగాలు ఆశించిన మేర రాకపోవడం,ఆర్థిక మాంద్యం కూడా రియల్ పై ప్రభావం చూపుతోంది. లేకుంటే హుజురాబాద్ ప్రాంతంలో రిజిస్ట్రేషన్ శాఖ ఆదాయం రెట్టింపు అయ్యేది. భూముల ధరలు గత రెండేళ్లుగా పెద్ద ఎత్తున పెరిగనప్పటికీ.. ఉన్నంతలో రియల్ ఎస్టేట్ వ్యాపారం చెప్పుకోదగ్గ స్థాయిలో జరుగుతోందని అభిప్రాయం వ్యక్తం అవుతోంది.

# ప్రభుత్వ భవనాల నిర్మాణ పనులు వేగవంతం చేయాలి

**-నాణ్యతతో పనులు పూర్తి చేసి ప్రజలకు అందుబాటులోకి తేవాలి**

**-జగిత్యాల జిల్లా కలెక్టర్ బి. సత్యప్రసాద్**



**చురకలు విలేకరి, మెట్ పల్లి, జూలై 8 :** ప్రభుత్వ భవనాల నిర్మాణ పనులు వేగవంతం చేయాలని, నాణ్యత తో పనులు పూర్తిచేసి ప్రజలకు అందుబాటులోకి తేవాలని జగిత్యాల జిల్లా కలెక్టర్ బి. సత్యప్రసాద్ అన్నారు. మెట్పల్లి పట్టణంలో నిర్మాణ దశలో ఉన్న ప్రభుత్వ పాఠశాల భవనం, ప్రభుత్వ వైద్యశాల భవననిర్మాణ పనుల ను జిల్లా కలెక్టర్ బి.సత్యప్రసాద్ క్షేత్రస్థాయిలో పరిశీలించారు .పనుల పురోగతిని పరిశీలించి నిర్మాణంలో ఎలాంటి జాప్యానికి తావు లేకుండా వేగవంతంగా పూర్తి చేయాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. ప్రజలకు మెరుగైన విద్యా, వైద్య సేవలు అందించడంలో ఈ భవనాలు కీలకమని పేర్కొన్న కలెక్టర్,నిర్దేశించిన గడువులోగా పనులు పూర్తి చేసి ప్రజలకు అందుబాటులోకి తీసుకురావాలని సూచించారు.నిర్మాణంలో నాణ్యత ప్రమాణాలను కచ్చితంగా పాటించాలని, నాణ్యమైన సామగ్రిని ఉపయోగించాలని స్పష్టం చేశారు.ప్రతి దశలో ఇంజినీరింగ్ అధికారులు క్షేత్రస్థాయిలో పర్యవేక్షణ చేపట్టి పనుల నాణ్యతను నిర్ధారించాలని ఆదేశించారు. నిర్మాణ పనులతో పాటు విద్యుత్, తాగునీరు, పారిశుద్ధం తదితర మౌలిక సదుపాయాలను కూడా సమాంతరంగా పూర్తి చేయాలని సూచించారు.ప్రభుత్వం ప్రజలకు మెరుగైన సౌకర్యాల కల్పనకు ప్రాధాన్యత ఇస్తోందని,అధికారులు సమన్వయంతో పనిచేసి నిర్మాణాలను త్వరగా పూర్తి చేయాలని కలెక్టర్ తెలిపారు.ఈ పరిశీలనలో జిల్లా విద్యాశాఖ అధికారి కె.రాము,ప్రభుత్వ వైద్యశాల సిబ్బంది,తహసీల్దార్, ఇంజినీరింగ్ అధికారులు,సంబంధిత శాఖల అధికారులు పాల్గొన్నారు.

# అభివృద్ధి సమీక్ష సమావేశం

**-పంచాయతీల అభివృద్ధికి అన్ని శాఖల సమన్వయం అవసరం**




**చురకలు విలేకరి ఇబ్రహింపట్నం జులై (08) :** జగిత్యాల జిల్లా ఇబ్రహీంపట్నం మండలకేంద్రం లోని మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో బుధవారం ఇబ్రహింపట్నం ఎంపిడివో సిహెచ్ గణేష్ బిపీడిపి,జిపి డిపి ,బ్లాక్,గ్రామ పంచాయతీ అభివృద్ధి ప్లాన్ పైన అవగాహన సమావేశం నిర్వహించారు.16 వ ఆర్థిక సంఘ ప్రణాళిక ద్వారా వచ్చే నిధులకు చేయవలసిన పనుల వివరములను ఎలా ఉపయోగించాలి. అట్టి నిధులకు మండల మరియు గ్రామ పంచాయతీ ల యొక్క ప్రణాళికలను ఎలా రూపొందించాలి, ఇట్టి ప్రణాళికలో అన్ని డిపార్ట్మెంట్ల అవశ్యకత ఏంటి, వారు ఇచ్చే నివేదికలు ఎలా ఇవ్వాలి అందరి సమన్వయంతో ఎలా పూర్తి అవుతుంది అనే అంశాలను క్లుప్తముగా మండల పంచాయతీ అధికారి అంబటి వెంకట రామకృష్ణా రాజు లు వివరించారు. అలాగే సర్ ఇన్యుమరేషన్ ఫాం ని ఎలా పూర్తి చేయాలి వాటిలోని సందేహాలను ఎంపిడిఓ వివరించారు.వీటితో పాటు సీజనల్ వ్యాధులు రాకుండా ఎలా నివారించాలి తీసుకోవాల్సిన తగు జాగ్రత్తలు గురించి మండల వైద్యాధికారి వనజ వివరించారు. ఈ కార్యక్రమంలో తహశీల్దార్ బి యస్ వి వరప్రసాద్, డిప్యూటీ తహశీల్దార్ ప్రసాద్, పిఆర్ ఎఇ దివ్య, ఆర్ డబ్ల్యుఎస్ ఎఈ మనోజ్, హార్టికల్చర్ అదికారి శ్రీనివాస్, విధ్యుత్ శాఖ ఎఇ సతీష్, హసింగ్ ఎఇ ఆకాంక్ష, అంగన్వాడీ సుపర్ వైజర్ శోభారాణి, అటవి సెక్షన్ అదికారి చైతన్య శ్రీ, ఎపియం శంకర్, సర్పంచులు పుప్పాల లక్ష్మీ, తోగరి రచన, తోట రమేష్, చల్ల రక్షిత, కానుగంటి లాస్య ప్రియ, తరి రామానుజం, పొనకంటి వెంకట్ అన్ని శాఖల అధికారులు, పంచాయతీ కార్యదర్శి లు, విఓఎ లు, సిసి లు, సిబ్బంది. తదితరులు పాల్గొన్నారు.

# టెలీ.. లా.. ఉచిత న్యాయ సలహా

**-పేద, మధ్య తరగతి ప్రజలకు వరం**



**చురకలు విలేకరి, జగిత్యాల, జూలై 8 :** సాదారణంగా ఏదయినా న్యాయ సమస్య ఎదురైతే సామాన్యుడు పరేషాన్ అవుతుంటాడు.ఎవరిని సంప్రదించాలి? వకీల్ ఫీజు ఎంత ఉంటుందో? కోర్టుల చుట్టూ తిరుగాలా?అనే ప్రశ్నలతో స తమతమవుతుంటాడు.చిన్న సమాచారం తెలుసుకోవాలన్నా వేల రూపాయలతో కూడిన పని అనుకుంటారు.ఈ నేపథ్యంలో పేద, మధ్య తరగతి ప్రజలకు అండగా నిలిచేందుకు కేంద్ర ప్రభుత్వం టెలీ.. లా విధానాన్ని అందుబాటులోకి తీసుకు వచ్చిందని తెలంగాణ ఆల్ సీనియర్ సిటిజెన్స్ అసోసియేషన్ జగిత్యాల జిల్లా అధ్యక్షులు, న్యాయవాది హరి అశోక్ కుమార్ తెలిపారు.ఎలాంటి రుసుము చెల్లించకుండానే నేరుగా హైకోర్టు న్యాయ వాదుల నుంచి ఉచితంగా మాతృ భాషలో న్యాయ సలహాలు పొందేశీదుకు ఈ టెలీ..లా ఉపయోగపడుతుంది.

**అపాయింట్మెంట్ తీసుకోవడం ఇలా...**

న్యాయ సలహా అవసరమైన దరఖాస్తు దారులు తమ ఆధార్ కార్డు, ఫోన్ నెంబర్‌తో సమీపంలోని మీ సేవా కేంద్రాలు, కామన్ సర్వీస్ కేంద్రాలు, డిజిటల్ సేవా కేంద్రాలను సంప్రదించాల్సి ఉంటుంది.ఆయా కేంద్రాల్లో నిర్వాహకులు ఉచితంగా దరఖాస్తు దారుల వివరాలు నమోదు చేసి హైకోర్టు న్యాయవాదితో మాట్లాడేందుకు ఒక నిర్దిష్ట సమయాన్ని కేటాయిస్తారు.అపాయింట్ మెంట్ ఖరారు అయ్యే సమయానికి దరఖాస్తు దారుడి ఫోన్ నెంబర్‌కు స్వయంగా హైకోర్టు న్యాయవాదే కాల్ చేస్తారు. సమస్యను విని దానికి తగిన చట్టపరమైన పరిష్కార మార్గాలను సూచిస్తారు.

**ఈ సమస్యలపై...**

మహిళలకు సంబందించిన వరకట్నం వేధింపులు,గృహ హింస, లైంగిక నేరాలు,ఆస్తి,భూ తగాధాలు, మహిళలు, పిల్లలు,వృద్ధులు,తమ ప్రాథమిక హక్కులు,ఉపాధి సమస్యలు ,ప్రభుత్వ పథకాల్లో ఎదురయ్యే అవరోదాలు,ఎఫ్.ఐ.ఆర్. నమోదు,అరెస్ట్ చేసి వ్యక్తిని నిర్భధించడం,ఆర్టీ ఐ,అట్రాసిటీ కేసులు,వాహన చట్టాల వంటి సమస్యలకు హైకోర్టు న్యాయవాది తో సలహాలు,పరిష్కారం మార్గాలు పొందే వీలు ఉంటుందని హరి అశోక్ కుమార్ ప్రజల సమాచారం కోసం తెలిపారు.

# సువిద్య హైస్కూల్లో మాక్ ఎలక్షన్



**చురకలు విలేకరి, జగిత్యాల, జూలై 8 :** ప్రజాస్వామ్య వ్యవస్థలో ఓటు హక్కు ఎంత విలువైనదో చిన్నప్పటి నుంచే విద్యార్థులకు అవగాహన కల్పించేందుకు జగిత్యాల పట్టణంలోని సువిద్య స్మార్ట్ స్కూల్ వినూత్న కార్యక్రమాన్ని నిర్వహించింది. విద్యార్థుల కొరకు మండలి ఎన్నికల పేరుతో మాక్ ఎలక్షన్ నిర్వహించి ప్రజాస్వామ్య స్ఫూర్తిని, అవగాహన ను విద్యార్థుల్లో కల్పించేందుకు చేసింది. జగిత్యాల పట్టణంలోని రాంబజార్‌లో ఉన్న సువిద్య స్మార్ట్ స్కూల్‌లో 2026-27 విద్యా సంవత్సరానికి సంబంధించి స్టూడెంట్ కౌన్సిల్ ఎన్నికలను మాక్ ఎలక్షన్ రూపంలో నిర్వహించారు. స్కూల్ లీడర్, ఆర్ట్స్ అండ్ స్పోర్ట్స్ సెక్రటరీ, డిసిప్లిన్ కమాండర్ వంటి వివిధ పదవులకు విద్యార్థులు అభ్యర్థులుగా పోటీ చేశారు.ఎన్నికల ప్రక్రియను నిజమైన ఎన్నికల తరహాలో నిర్వహిస్తూ బ్యాలెట్ ద్వారా విద్యార్థులు తమ ఓటు హక్కును వినియోగించుకున్నారు. ఓటు వేయడం,అభ్యర్థిని ఎన్నుకోవడం, ప్రజాస్వామ్యంలో ప్రతి ఓటు విలువ వంటి అంశాలను ఉపాధ్యాయులు విద్యార్థులకు వివరించారు.ఈ కార్యక్రమం ద్వారా భావితరాలకు బాధ్యతగల పౌరులుగా తీర్చిదిద్దే క్రమంలో విద్యార్థుల్లో బాధ్యతాయుత మైన ఓటర్లుగా ఎదగాలనే చైతన్యం పెంపొందించడం పాఠశాల ప్రధాన ఉద్దేశమని యాజమాన్యం తెలిపింది. ప్రజాస్వామ్య విలువలు,నాయకత్వ లక్షణాలు, క్రమశిక్షణ,బాధ్యత వంటి అంశాలపై విద్యార్థులకు ప్రత్యక్ష అవగాహన కలిగేలా ఈ మాక్ ఎలక్షన్ ఉపయోగపడిందన్నారు.